

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు

తుమ్మపాల, జూలై 4 (ఆంధ్రజ్యోతి): అర్హులైన కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు అందించనున్నామని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు సీహెచ్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గుర్తింపు కార్డులున్న కౌలు రైతులు గ్రూపుగా ఏర్పడి బ్యాంకు రుణాలు పొందవచ్చునన్నారు. వ్యవసాయశాఖ రాయితీలను పొందే వీలుంటుందన్నారు. వ్యవసాయాధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో కౌలు రైతులకు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. సమావేశంలో వ్యవసాయాధికారి పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దుతా

పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్

- కృష్ణాదేవిపేటలో ఘనంగా అల్లూరి జయంతి
- పార్కు అభివృద్ధికి హోం మంత్రి రూ.5 లక్షల విరాళం
- రూ.30 లక్షల ఎంపీ ల్యాడ్స్ ప్రకటించిన సీఎం రమేశ్
- అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు సేకరిస్తానని హామీ



అల్లూరి కాంస్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు అనిత, రవీంద్ర, దుర్గేష్, ఎంపీలు సీఎం రమేష్, అప్పలనాయుడు, తదితరులు

కృష్ణాదేవిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి):
విప్లవ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు సమాధులున్న పార్కును కలుపుతూ అనకాపల్లి జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా శుక్రవారం గొలుగొండ మండలం కృష్ణాదేవిపేటలోని అల్లూరిపార్కులో అల్లూరి, గంటందొర సమాధులు, విగ్రహాలకు శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, ఎంపీలు సీఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, టీడీపీ, జనసేన నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంతకుముందు రామాలయం నుంచి అల్లూరి పార్కు వరకు కాగడాలతో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు.

అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, దేశ స్వాతంత్ర్యం కోసం గిరిజన ప్రాంతంలో మహోద్యమం నడిపి, వీరోచిత పోరాటం చేసిన అల్లూరి అందరికీ ఆదర్శమన్నారు. ఈ స్ఫూర్తితో యువత సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. అల్లూరిపార్కుతో సహా అల్లూరి అశువులు బాసిన ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, అనకాపల్లి జిల్లాను టూరిజం సర్క్యూట్‌గా మారుస్తామని హామీ ఇచ్చారు. ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఉద్యమాలకు స్ఫూర్తి అల్లూరికి నివాళులర్పించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గంజాయి రవాణా చేసి పట్టుబడిన వారికి ప్రభుత్వ పథకాలను రద్దుచేసే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు.



అల్లూరి, గంటందొరల సమాధులకు పుష్పగుచ్ఛంతో నివాళులర్పిస్తున్న మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, ఎంపీ సీఎం రమేష్

హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అల్లూరి స్ఫూర్తితో గంజాయి నిర్మూలనకు పోరాడాలని పిలుపునిచ్చారు. పార్కులో ఏర్పాటుచేయనున్న సోలార్‌పవర్ లేదా జిమ్ ఏర్పాటుకు రూ.5 లక్షలు విరాళంగా అందిస్తానని ప్రకటించారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ పార్కు అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.30లక్షలు ప్రకటించారు. మరిన్ని శ్వాశత కట్టడాల కోసం వివిధ కంపెనీల ప్రతినిధులు, స్నేహితుల ద్వారా నిధులు సమకూరుస్తానని హామీ ఇచ్చారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ పార్కు అభివృద్ధికి రూ.10లక్షలు విరాళమిచ్చి భాగస్వుడిని కావడం ఆనందంగా ఉందన్నారు. కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ అల్లూరి స్ఫూర్తితో తల్లిదండ్రులు పిల్లల పెంపకంపై ... మిగతా 8వ పేజీలో

జీఎస్టీ అక్రమాలకు కళ్లెం!

పన్ను ఎగవేతదారుల వివరాలు సేకరణ

- బకాయిలతో సహా వసూలుకు కార్యాచరణ
- జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటుచేసిన కలెక్టర్
- ప్రతినెలా సమావేశమై ప్రభుత్వ ఆదాయం పెంచేలా చర్యలు
- క్షేత్రస్థాయి తనిఖీలకు సిద్ధమవుతున్న యంత్రాంగం



అనకాపల్లి మండలం మార్టూరులో జీఎస్‌టీ చెల్లించకుండానే నిర్వహిస్తున్న క్వారీ

(అనకాపల్లి, ఆంధ్రజ్యోతి)
వస్తు సేవల పన్ను (జీఎస్టీ) చెల్లింపుల్లో మోసాలు, ఎగవేతలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న వారి వివరాలు రాబట్టేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది. కొంతమంది వ్యాపారులు జీఎస్టీ ఎగవేసేందుకు కాగితాల్లో కంపెనీలు సృష్టించి మోసాలకు తెగబడుతున్నారు. భారీగా వ్యాపార లావాదేవీలు సాగిస్తున్నా, జీఎస్టీ పరిధిలోకి రాకుండా తప్పించుకుంటున్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.

ఇందులో భాగంగా వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ ఎ.బాబు సూచనల మేరకు జిల్లాలో జీఎస్టీ వసూళ్లపై కలెక్టరు విజయకృష్ణన్ ఇటీవల జిల్లా వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి, జిల్లా జీఎస్టీ సమన్వయ కమిటీని నియమించారు. ఈ కమిటీలో పరిశ్రమలు, వ్యాపారసంస్థలు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, మున్సిపల్‌అడ్మినిస్ట్రేషన్, బ్యాంకులు, పరిశ్రమలు, గనులు, పంచాయతీరాజ్, జీవీఎంసీ శాఖలతో పాటు వృత్తి పన్ను వసూళ్ల పెంపులో భాగంగా పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ బోర్డు, టెక్నికల్ ఎడ్యుకేషన్ అధికారులను భాగస్వాములను చేశారు. సంబంధిత శాఖల అధికారులు వాణిజ్య పన్నుల శాఖతో సమన్వయంతో పని



అనకాపల్లిలో జీఎస్టీ బోర్డు లేని టింబర్ డిపో

చేసి జీఎస్టీ వసూళ్ల పెంపు, ఎగవేతదారుల గుర్తింపునకు చర్యలు చేపట్టాలని సూచించారు. పన్ను ఎగవేస్తున్న వ్యాపార సంస్థలపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ప్రతి నెలా సమన్వయ కమిటీ సమావేశమవ్వాలని ఆదేశించారు.

అరకొరగా వసూళ్లు

జిల్లా వాణిజ్య పన్నులశాఖ గణాంకాల ప్రకారం అనకాపల్లి సర్కిల్‌లో 5,285 వ్యాపార సంస్థలు, అచ్యుతాపురం సర్కిల్‌లో 6,701 వెరసి 9,986 సంస్థలు జీఎస్టీ చెల్లింపుల కోసం రిజిస్టర్ చేసుకున్నాయి. వాటి ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో అనకాపల్లి సర్కిల్‌లో రూ.70.84 కోట్లు, అచ్యుతాపురం సర్కిల్‌లో 177.11 కోట్లు మొత్తం రూ.247.35 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో అనకాపల్లి సర్కిల్‌లో రూ.16.12 కోట్లు, అచ్యుతాపురం సర్కిల్‌లో రూ.50.77 కోట్లు మొత్తం రూ.66.89 కోట్లు జీఎస్టీ వసూలైంది. వాస్తవానికి జిల్లాలో నల్లరాయి క్వారీలు, టింబర్ డిపోలు, ఫార్మా కంపెనీలు రూ.కోట్లలో వ్యాపార లావాదేవీలు సాగిస్తున్నాయి. అనకాపల్లి, నర్సీపట్నం పరిసరాల్లోనే 350కి పైగా నల్లరాయి క్వారీలున్నాయి. వాటి నుంచి ప్రతి రోజూ వందల లారీల్లో రాళ్లను రాంబిల్లి ఎన్‌ఓఏబీకి తరలిస్తున్నారు. అంతేకాకుండా ఉమ్మడి విశాఖ జిల్లాల్లో ఎక్కడ నిర్మాణాలు ... మిగతా 8వ పేజీలో



శ్రీకృష్ణావతారంలో దర్శనమిస్తున్న జగన్నాథస్వామి

శ్రీకృష్ణావతారంలో జగన్నాథుడు

చోడవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): రథోత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీకేశవ స్వామి ఆలయంలో కొలువుదీరిన జగన్నాథుడు శుక్రవారం శ్రీకృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధానార్చకులు సుదర్శన సీతారామాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల పెద్ద సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.

కొత్తూరులో మెగా పార్కు

- రూ.5.35 కోట్లతో నిర్మించనున్న వీఎంఆర్‌డీఏ
- బోర్డు సమావేశంలో నిర్ణయం

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి):
జిల్లాలోని కొత్తూరులో రూ.5.35 కోట్ల వ్యయంతో సకల సౌకర్యాలతో పెద్ద పార్కు నిర్మించాలని వీఎంఆర్‌డీఏ నిర్ణయించింది. వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో దీనిపై తీర్మానం చేశారు. సర్వే నంబరు 608/1పిలో 5.68 ఎకరాల విస్తీర్ణంలో పార్కు నిర్మిస్తారు. అందులో పిల్లల కోసం ఆటస్థలం, యోగాసనాలు వేసుకోవడానికి వీలుగా ఏర్పాట్లు, యోగా ముద్రలతో కూడిన విగ్రహాలు, జిమ్ పరికరాలు, యాంఫీ థియేటర్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, టెన్నిస్, ఫుట్‌బాల్ కోర్టులు, స్కేటింగ్ రింక్ ఏర్పాటు చేస్తామని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ కె.విశ్వనాథన్ తెలిపారు. విశాఖపట్నం బీచ్ రోడ్డులోని పార్కులో స్కేటింగ్ రింక్ పక్కనే రూ.2.5 కోట్ల వ్యయంతో 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీల నిర్వహణ, అంతర్జాతీయ పోటీలకు అనుగుణంగా స్కేట్ బోర్డ్ పార్క్ నిర్మించనున్నామన్నారు. ఈ సమావేశంలో పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ వర్చువల్‌గా పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయం

విజన్-2047, పి 4 లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలి

- ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి
- స్వర్ణాంధ్ర ప్రణాళికలపై సమీక్ష సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర

అనకాపల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి):
పేదరికం లేని రాష్ట్రాన్ని సాకారం చేయడమే విజన్ 2047, పి4 ఉద్దేశమని జిల్లా ఇన్‌చార్జి, గనులు, ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం స్వర్ణాంధ్ర 2047లో భాగంగా జిల్లా భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికపై ప్రముఖ పారిశ్రామికవేత్తలు, సీఎస్ఆర్ ప్రతినిధులు, ఎంపీ సీఎం రమేశ్‌తో కలిసి జిల్లా స్థాయి కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాలో పి-4 కార్యక్రమంపై మంత్రికి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి విజన్ డాక్యుమెంట్లు రూపొందించుకోవాలన్నారు. జిల్లా, నియోజకవర్గాల వారీగా బంగారు కుటుంబాలను, మార్గదర్శకాలు గుర్తించాలని సీఎం సూచించారన్నారు. రాష్ట్ర, కుటుంబ ఆదాయాల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలపై చర్చలు జరపాలన్నారు. వ్యవసాయం, సర్వీసులు, పారిశ్రామిక రంగాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని స్థాయిల్లో విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

తలసరి ఆదాయం పెరగాలి

విశాఖ జిల్లా తలసరి ఆదాయం రూ.4 లక్షలు ఉండగా, అనకాపల్లి జిల్లా తలసరి ఆదాయం రూ.2 లక్షలకే పరిమితం కావడం బాధాకరమని మంత్రి వ్యాఖ్యానించారు. భారీ వ్యత్యాసం తగ్గించేందుకు అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. పి4 కార్యక్రమం ద్వారా పేదరికంలో ఉన్న వారికి ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఆర్థిక అసమానతలు తగ్గించే అవకాశాలున్నాయన్నారు. జిల్లాలో 64,518 బంగారు కుటుంబాలు, లక్ష మందికిపైగా కుటుంబ సభ్యులున్నారని, ప్రభుత్వ పథకాలతో పాటు ప్రైవేటు వ్యక్తుల ప్రోత్సాహంతో వారంతా ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పడాలన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తేనే పేదరిక నిర్మూలన సాధ్యమన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎంపికచేసిన 2,104 బంగారు కుటుంబాల్లో 1,700 కుటుంబాలను దత్తత తీసుకున్నారన్నారు. అధికారులు ఎమ్మెల్యేల సూచనలు, సలహాలతో విజన్ డాక్యుమెంట్లు తయారుచేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు విజయకృష్ణన్ జిల్లా అభివృద్ధి ప్రణాళికలను మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు వివరించారు. సమావేశానికి ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, సుందరపు విజయ్‌కుమార్, కార్పొరేషన్ల చైర్మన్లు బత్తుల తాతయ్యబాబు, మళ్ల సురేంద్ర, పీవీజీ కుమార్, పీలా గోవింద సత్యనారాయణ, ప్రగడ నాగేశ్వరరావు, జిల్లా అధికారులు హాజరయ్యారు.

సాగులో మేటిగా..

జిల్లాలో వ్యవసాయరంగం అభివృద్ధికి కృషి

- స్వదేశీ దర్శన్, ప్రసాద్ పథకాలతో నూకాంబిక ఆలయం అభివృద్ధి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



నూకాంబిక అమ్మవారి ఆలయంలో మాధవ్

అనకాపల్లి టౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి):
జిల్లాలో వ్యవసాయ రంగం అభివృద్ధికి కృషి చేస్తానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని దర్శించుకునేందుకు శుక్రవారం వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో వ్యవసాయ రంగం వెనుకబడి ఉండడానికి కారణాలను అన్వేషించి, వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలతో చర్చించి ఈ రంగంలో జిల్లాను అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. నూకాంబిక అమ్మవారి ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వ స్వదేశీదర్శన్, ప్రసాద్ పథకాల ద్వారా నిధులు మంజూరుచేయిస్తానన్నారు.

బీజేపీ జెండా కూటమి అజెండాతో ముందుకు వెళ్తామని మాధవ్ స్పష్టం చేశారు. శారదానదిలో 72 చోట్ల గ్రోయిన్లు శిథిలమయ్యాయని, వాటిని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకొని సాగుకు సమృద్ధిగా నీరందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రహదారుల సమస్యను ఎంపీ దృష్టికి తీసుకువెళ్తానన్నారు. అధ్వానంగా ఉన్న అనకాపల్లి- మాడుగుల రహదారికి కొత్త రూపు వచ్చేలా చూస్తానన్నారు. దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారమందిస్తామన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగశ్రీను, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ్‌కు పీలా నాగశ్రీను బెల్లం దిమ్మను బహూకరించారు.

గోదాములో అగ్నికీలలు

పెదబొడ్డేపల్లి మార్కెట్ యార్డులో ప్రమాదం

- రూ.60 లక్షలు విలువ చేసే పసుపు దుంపలు దగ్ధం
- మరో రూ.10 లక్షల విలువైన యంత్రాలకు నష్టం
- మంటలను అదుపుచేసిన రెండు అగ్నిమాపక శకటాలు
- పరిశీలించిన మార్కెటింగ్ శాఖ ఏడీ



గోదాములో మంటలు ఎగసిపడుతున్న దృశ్యం

నర్సీపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి):
విద్యుత్ షార్ట్ షర్క్యూట్ కారణంగా పెదబొడ్డేపల్లి మార్కెట్ యార్డు గోదాములో భారీ అగ్ని ప్రమాదం సంభవించి రూ.70 లక్షల మేర ఆస్తినష్టం జరిగింది. ఈ సంఘటన గురువారం అర్ధరాత్రి జరిగి ఉండవచ్చని అగ్నిమాపక అధికారులు భావిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి.

బెస్ట్ ఆర్గానిక్ పసుపు వ్యాపారి పెదిరెడ్ల గోవింద్ ఏఎంసీ గోదామును అద్దెకు తీసుకున్నాడు. ఏజెన్సీలో పసుపు దుంపలు కొనుగోలు చేసి ఇక్కడ పాలిష్ చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటాడు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత గోదాము నుంచి మంటలు వ్యాపించడాన్ని ఓ కలాసీ గమనించి ఏఎంసీ సెక్యూరిటీ గార్డుకు సమాచారం ఇచ్చాడు. అతడు అగ్నిమాపక కేంద్రానికి తెలియపరచడంతో అగ్నిమాపక అధికారి అప్పలస్వామి, సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నించారు. నర్సీపట్నం, రావికమతం నుంచి వచ్చిన రెండు అగ్నిమాపక శకటాలతో ... మిగతా 8వ పేజీలో

మత్స్యకారుని గాలింపు ముమ్మరానికి ఆందోళన



సముద్రంలో నినాదాలు చేస్తున్న మత్స్యకార నాయకులు

అచ్యుతాపురం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : చేపల వేటకు బుధవారం వెళ్లి గల్లంతైన చోడిపల్లి ఎర్రయ్య కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని మత్స్యకార నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పూడిమడక తీరంలో ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారుడు గల్లంతై మూడు రోజులైనా ఆచూకీ తెలియకపోవడంతో అంతా ఆందోళన చెందుతున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మిడి అప్పారావు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

'దోసూరులో ట్యాంక్‌కు మరమ్మతులు చేపట్టాలి'

అచ్యుతాపురం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): దోసూరు ఎస్సీ కాలనీలో గల వాటర్ ట్యాంక్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ ఆదేశించారు. వాటర్ ట్యాంక్ పాడవ్వడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్న విషయం ఆయన దృష్టికి వెళ్లడంతో శుక్రవారం పరిశీలించారు. ట్యాంకకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అలాగే, గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నర్మాల రామకృష్ణ, తమరాన తాతబాబు, సింగంపల్లి అప్పారావుతో పాటు అధికారులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే అక్రమాలపై విచారణకు ఫిర్యాదు

అచ్యుతాపురం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఎలమంచిలి మాజీ ఎమ్మెల్యే ఉప్పలపాటి కన్నబాబురాజు అధికారంలో ఉండగా కొండకర్ల, పూడిమడకలలో భూములు ఆక్రమించుకున్నారని పూడిమడక మత్స్యకార నాయకుడు మేరుగు రాజుబాబు ఆరోపించారు. ఈ మేరకు ఇదే అంశంపై శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. తక్షణమే విచారణ జరపాలని ఆయన కోరారు.

మునగపాకలో 'ప్రగడ' వినతుల స్వీకరణ

మునగపాక, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి టీడీపీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ శ్రేణుల నుంచి నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై పార్టీ మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్ ఆధ్వర్యంలో పలువురు వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజాన రమేష్‌కుమార్, భీమరశెట్టి శ్రీనివాసరావు, ఆడారి మంజు, కాండ్రేగుల శంకర్, మళ్ల వరహా నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వంగవీటి మోహనరంగా జయంతి



రంగా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తూర్పు కాపు నేతలు

ఎలమంచిలి, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో శుక్రవారం వంగవీటి మోహనరంగా జయంతిని స్థానిక తుర్పు కాపు నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ రోడ్డులో నాయకులు బొద్దపు శ్రీను, గొర్లె నానాజీ, కొఠారు కొండబాబు, కరణం శ్రీహరి, నరేష్ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆయన సేవలను కీర్తించారు. ఈ కార్యక్రమంలో కరణం రవికుమార్, నక్కా వెంకట్రామన్, ఎ.రమణ, నాని, సతీష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా అల్లూరికి అంజలి



మల్లవరంలో అల్లూరి విగ్రహం వద్ద ఎమ్మెల్యే సుందరపు నివాళి



రాంబిల్లిలో...

అచ్యుతాపురం రూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : అల్లూరి సీతారామ రాజు తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నతుడు అని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. అల్లూరి జయంతి సందర్భంగా మండలంలోని మల్లవరంలో శుక్రవారం ఏర్పాటైన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. బ్రిటీష్ వారిని ధైర్యంగా ఎదుర్కొని ప్రజల స్వేచ్ఛా సాతంత్ర్యం కోసం పోరాడిన ధీశాలిగా పేర్కొన్నారు. నేటితరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కూటమి నాయకులు బైలపూడి రామదాసు, కొరెడ్ల ప్రకాశ్, పిన్నమ రాజు వాసు, చిన్ని శ్రీనివాసరావు, మహాలక్ష్మీ నాయుడు, ధూళి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే, క్షత్రియ సంఘ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మల్లవరం సర్పంచ్ పిన్నమరాజు వాసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడిగా పిన్నమరాజు పవన్ వర్మ, ఉపాధ్యక్షుడిగా దంతులూరి నరేష్ వర్మ, కార్యదర్శిగా పిన్నమరాజు శైలేష్ వర్మలతో పాటు మరి కొందరిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ ప్రతినిధులు పిన్నమరాజు రామంరాజు, మణిరాజు, శివాజీ రాజు, చిరంజీవి రాజు, దంతులూరి తిరుపతి వర్మ, నరేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

మునగపాకలో...

మునగపాక : మండలంలోని తిమ్మరాజుపేటలో అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ ఆడారి మంజు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో టీడీపీ నాయకులు భీమరశెట్టి శ్రీనివాసరావు, డొక్కా నాగభూషణం, పెంటకోట విజయ్, బి.వి.రమణ, సూరిశెట్టి రాము, మళ్ల వరహా నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే, మునగపాకలో గల ప్రసాద్ క్యాంపు కార్యాలయంలో జరిగిన అల్లూరి జయంత్యుత్సవంలో అరకు ఎంపీ గుమ్మడి తనూజా రాణి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్, సర్పంచ్‌లు బొడ్డేడ శ్రీను, దిమ్మల అప్పారావు, బీశెట్టి గంగ అప్పలనాయుడు, దాసరి అప్పారావు, నరాలశెట్టి సూర్యనారాయణ, ఆడారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మునగపాక, మండలం తిమ్మరాజుపేటలో...

రాంబిల్లిలో...

రాంబిల్లి: మండల కేంద్రం రాంబిల్లిలో అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జి.దేముడునాయుడు, అల్లూరి సంఘం అధ్యక్షులు భూపతి అప్పారావు, ఐద్వా మండల కార్యదర్శి చందక మంగ తాయారు, సీఐటీయూ మండల కన్వీనర్ చందక రామకృష్ణ, యువజన సంఘం నాయకులు ఎరిపిల్లి రాము, ఆటో, ముఠా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సుపరిపాలన కూటమికే సాధ్యం

- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై టీడీపీ శ్రేణులు ప్రచారం
- ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి హామీ



మునగపాకలో పథకాలపై కరపత్రాలు పంచిపెడుతున్న ప్రగడ

మునగపాక, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రస్తుతం రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందని రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని తిమ్మరాజుపేటలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలను వివరించి, అవి అర్హులందరికీ అందుతున్నదీ లేనిది అడిగి తెలుసుకున్నారు. అన్నివర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రగతిని చూడలేని వైసీపీ నాయకులు విషం కక్కుతున్నారని, ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానికుల ద్వారా సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గవర, మాదిగ కార్పొరేషన్ల డైరెక్టర్లు భీమరశెట్టి శ్రీనివాసరావు, డొక్కా నాగభూషణం, నాయకులు ఆడారి మంజు, పెంటకోట విజయ్, కాండ్రేగుల శంకర్, సబ్బి శ్రీను, మళ్ల వరహా నర్సింగరావు, బి.వి.రమణ, సూరిశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో...

ఎలమంచిలి : ప్రజారంజక పాలన కూటమి ప్రభుత్వానికే సాధ్యమని మునిసిపాలిటీలోని 12వ వార్డు టీడీపీ నాయకులు కరణం రవి కుమార్, ఊట సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం వార్డులో సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ సేనాపతి రాజా మహేష్ పాల్గొన్నారు.



ఎలమంచిలి మునిసిపాలిటీ పరిధి 12వ వార్డులో...

అచ్యుతాపురం మండలంలో...

అచ్యుతాపురం :మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ మేరుగు బాపు నాయుడు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పూడిమడకలో ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ వేట నిషేధ సమయంలో అర్హులైన మత్స్యకారులకు రూ.20 వేలు చొప్పున ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిదేనన్నారు. ఈ కార్యక్రమంలో మేరుగు వెంకటరావు, సమ్మింగి లక్ష్మణ, ఎరిపల్లి కోదండరావు, మేరుగు మహేష్, యజ్జల శ్రీరామ్, యజ్జల బీడుబాబు, కొవిరి బంగారయ్య, దోని కాసుబాబు తదితరులు పాల్గొన్నారు.



అచ్యుతాపురం మండలం పూడిమడకలో..

రాంబిల్లి మండలంలో...

రాంబిల్లి : రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని టీడీపీ రాంబిల్లి మండల శాఖ అధ్యక్షుడు లాలం భతర్ అన్నారు. మండలంలోని లాలం కోడూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ లాలం రమేష్‌నాయుడు, నాయకులు మాకిరెడ్డి అప్పారావు, లాలం అభిరామ్, తాతాజీ, నాని, బంగార్రాజు, రామారావు, రామకృష్ణ, లాలం సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మన్యం వీరుడు అల్లూరి జయంతి

పాయకరావుపేట/నక్కపల్లి/ఎస్.రాయవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు పాయకరావుపేటలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాజుగారిబీడులో అల్లూరి చిత్రపటానికి నాయకులు రాజబాబురాజు, జగన్నాథ రాజు తదితరులు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాకర్లపూడి నరసింహరాజు, వేరుచెర్ల శ్రీనివాసరాజు, పెన్నంరాజు, పెద్దిరాజు, రఘురామ రాజు పాల్గొన్నారు. అలాగే నక్కపల్లి మండలంలో అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. వేంపాడులో క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి సంఘ పెద్దలు ఎ.చిన పేర్రాజు, అప్పలరాజు, మణిరాజు, విజయరాజు, వెంకటపతిరాజు, సురేశ్‌రాజు, శ్రీనురాజు, రవిరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ రత్నం, జడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ, వైసీపీ మండల అధ్యక్షుడు ఎస్.నరసింహమూర్తి, వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ ఎస్.శ్రీను, నాయకులు ఎస్.గోవింద్, జి.తిరుపతిరావు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహశీల్దార్ నరసింహమూర్తి, టీడీపీ నాయకులు కొప్పిశెట్టి కొండబాబు, వెలగా శ్రీను, కొప్పిశెట్టి బుజ్జి, సర్పంచ్ ప్రగడ వీరబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పాయకరావుపేట రాజుగారిబీడులో 'అల్లూరి' చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఎస్.రాయవరం మండలంలోని గుడివాడలో క్షత్రియ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సమితి అధ్యక్షుడు శ్రీపతిరాజు, సర్పంచ్ శ్రీనుబాబు, ఉప సర్పంచ్ రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

వరి విత్తనాలకు మొలక పరీక్ష అవసరం

- ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్ కె.సాయి



నక్కపల్లి రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న మేనేజర్ సాయి

నక్కపల్లి/పాయకరావుపేట రూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): వరి సాగులో మంచి దిగుబడులను సాధించడం కోసం విత్తనాలకు మొలక పరీక్ష చేసుకోవాలని ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్ కె.సాయి సూచించారు. నక్కపల్లి, ఉద్దండపురం, పాయకరావుపేట మండలంలోని మంగవరం, నామవరం రైతు సేవా కేంద్రాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రం సిబ్బంది డీ కృషి యాప్ ద్వారా రైతులకు విత్తనాలు ఇవ్వాలని ఆదేశించారు. రైతులు వరి విత్తనాలను మొలక పరీక్ష చేసుకోవాలని సూచించారు. తెగుళ్లు, పురుగులు తట్టుకునే మార్టేరు రకాలు ఎంచుకోవాలని చెప్పారు. అనంతరం పలు పంట పొలాలను ఆయన పరిశీలించారు. నక్కపల్లి మండలంలో 920 క్వింటాళ్లు, పాయకరావుపేట మండలంలో 910 క్వింటాళ్ల విత్తనాలను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్టు ఏవోలు ఉమాప్రసాద్, ఆదినారాయణ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సాయి కుమారి, సిబ్బంది రాకేశ్, నాయుడు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి అనిత

సీసీ రోడ్లు, పాఠశాల అదనపు భవనాల ప్రారంభోత్సవం

ఎస్.రాయవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. గుడివాడ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపతిరాజుపేట గ్రామంలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అందిస్తుండడంతో ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకొని గ్రామాలను మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన హోం మంత్రి అనితకు స్థానిక మహిళలు హారతులతో బ్రహ్మరథం పెట్టారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అనిత ఇటింటికి వెళ్లి వివరించడంతో పాటు వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రూ.11 లక్షలతో నూతనంగా నిర్మించిన భవనం అదనపు గతులను మంత్రి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే రూ.7.5 లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు. తరువాత ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో కొబ్బరి మొక్కలను నాటారు. అలాగే కొత్తపోలవరం గ్రామంలో టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు నూతనంగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ ఎంపీపీ యేజెర్ల వినోద్‌రాజు, టీడీపీ మండల అధ్యక్షుడు అమలకంటి అబద్దం, సీనియర్ నాయకులు అల్లు నరసింహమూర్తి, గుర్రం రామకృష్ణ, తుమ్మపాల నాగేశ్వరరావు, కోన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీపతిరాజుపేటలో మహిళలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న మంత్రి అనిత

వంగవీటి మోహనరంగాకు ఘన నివాళులు

పాయకరావుపేట/పాయకరావుపేట రూరల్/నక్కపల్లి/ఎస్.రాయవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మండలంలో కాపు ఉద్యమ నేత వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జీవీఆర్ నగర్ వద్ద వంగవీటి విగ్రహానికి నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కాపునాడు నియోజకవర్గ అధ్య క్షుడిగా నియమితులైన నాగార్జునను సత్కరించారు. గుంటపల్లి గ్రామంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి గెడ్డం బుజ్జి, గెడ్డం ఆకాశ్ వంగవీటి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రంగా ఆశయ సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా బుజ్జి పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేశ్, నాయకులు డి.సాయిబాబా, జగతా శ్రీను, ఎం.నారాయణరావు, వై.సన్నబాబు, డి.బాబి, ఎం.రమాకుమారి, ఎస్.పద్మ, జి.నాగు, ఎం.సూర్యప్రకాశ్, జి.కనకరాజు, వి.మహేశ్, పి.లచ్చబాబు, సుబ్బారావు పాల్గొన్నారు. అలాగే ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు, కాపు సంఘ నేతలు కె.బుజ్జి,వెంకట రమణ, సర్పంచ్ పి.వీరబాబు, కె.శ్రీను, దొరబాబు, వాసు, ఎస్.శ్రీను తదితరులు వంగవీటి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకూరి వెంకటేశ్వరరావు, బి.బాబ్జీ, ఈశ్వరరావు, పి.సత్తిబాబు పాల్గొన్నారు.



పాయకరావుపేటలోరంగా విగ్రహానికి పూలమాల వేస్తున్న గెడ్డం బుజ్జి, ఆకాశ్

ఎస్.రాయవరంలో ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, జనసేన మండల యూత్ ప్రెసిడెంట్ లింగంపల్లి జ్యోతికుమార్ వంగవీటి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తేటకాలి అరవింద్, వీసం సాయి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీఎస్‌వో ఒలింపియాడ్‌లో చైతన్య విద్యార్థుల ప్రతిభ

పాయకరావుపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఐఎన్‌టీఎస్‌వో ఒలింపియాడ్ పరీక్షలో పాయకరావుపేట చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు 212 మంది ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ మాణిక్యాలరావు తెలిపారు. వీరంతా సెకండ్ లెవెల్ దాటారన్నారు. వీరిలో ప్రథమ స్థానంలో నిలిచిన పూజిత, వేదిక సౌమ్య లెనోవా టాబ్లెట్లు సాధించగా, ఇద్దరు విద్యార్థులు రెండో బహుమతిగా స్మార్ట్ వాచ్‌లు, ముగ్గురు విద్యార్థులు మూడో బహుమతిగా వైర్‌లెస్ హెచ్ సెట్‌లు సాధించారన్నారు. నలుగురు విద్యార్థులు నాలుగో బహుమతిగా రెడ్ బోల్ట్ బ్యాక్ ప్యాక్‌లు, మిగిలినవారు కన్సొలేషన్ బహుమతులు అందుకున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభలో సీఐ జి.అప్పన్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఏజీఎం ఎమ్.వీ.సురేశ్, ఆర్ఐ గోపినాథ్, అకడమిక్ కోఆర్డినేటర్ పట్నాయక్, వైస్ ప్రిన్సిపాల్ రమణ, సీ బ్యాచ్ ఇన్‌చార్జి లక్ష్మీకాంతం, డీన్ మనీశ్, ప్రైమరీ ఇన్‌చార్జిలు కల్పన, ఝాన్సీ, ఏవో విజయ్ పాల్గొన్నారు.



ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని అభినందిస్తున్న సీఐ అప్పన్న

పారిశుధ్య పనులు మొక్కుబడిగా చేస్తే చర్యలు

నక్కపల్లి,జూలై 4 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య పనులు మొక్కుబడిగా చేస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో సీతారామరాజు హెచ్చరించారు. మండలంలోని సీహెచ్‌ఎల్ పురంలో శుక్రవారం పారిశుధ్య పనులను పరిశీలించారు. తడి, పొడి చెత్తను ఎప్పటికప్పుడు సేకరించి, సంపద కేంద్రానికి తరలించాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. గ్రీన్ అంబాసిడర్లు సకాలంలో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. అనంతరం ఉపమాక, అమలాపురం పంచాయతీల్లో తాగునీటి సరఫరా, బోర్ల నిర్వహణ, సంపద కేంద్రాలపై ఆరా తీశారు. ఆయన వెంట కార్యదర్శి జయప్రకాశ్ ఉన్నారు.

వ్యాసరచన పోటీలు

నక్కపల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పెదబోదిగల్లం ఉన్నత పాఠశాలలో తల్లికి వందనంపై విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలకు పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో బహుమతులు అందజేస్తామని ఈ సందర్భంగా హెచ్ఎం ఎస్.జయశ్రీ తెలిపారు. కార్యక్రమంలో తెలుగు పండిట్ ఆచార్యులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవానికి తరలిరండి

పాయకరావుపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 7న నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవానికి కార్యకర్తలు తరలిరావాలని సంఘం జిల్లా ఇన్‌చార్జి పోసపల్లి వెంకటరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో జరిగే ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రావాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గంపల చినరాజు, నాయకులు సలికే గోవిందరావు, గంపల సుబ్బారావు, ఆరుగుల రమేశ్, కొండబాబు, గంపల వీరబాబు, గంటేడ రమణ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

ఎస్. రాయవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొరుప్రోలు, దార్లపూడి, ఎస్.రాయవరం, పెదగుమ్ములూరు, ధర్మవరం సబ్ స్టేషన్ల పరిధిలోని వ్యవసాయ సర్వీసులకు ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈపీడీసీఎల్ ఈఈ రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. పెట్టుగోళ్లపల్లి, రామయ్యపట్నం, నీలాద్రిపురం, పెదగుమ్ములూరు, భీమవరం, గోకులపాడు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు, నక్కపల్లి మండలంలోని రామకృష్ణపురం, పెద దొడ్డుగొల్లు, సీతమ్మపాలెం గ్రామాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా ఉండదని ఆయన చెప్పారు.

ముగిసిన వారాహి నవరాత్రులు

నక్కపల్లి,జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఉపమాక శివాలయంలో శుక్రవారం వారాహి నవరాత్రులు ముగిశాయి. నక్కపల్లి, ఉపమాక పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. వారితో ఆలయ అర్చకులు మహేశ్, సంతోశ్ సామూహిక కుంకుమ పూజలు, అభిషేకాలు, హోమాలు చేయించారు. వారాహి అమ్మవారికి నవరాత్రి పూజలు చేసిన భక్తులంతా శుక్రవారం రాత్రితో దీక్షలు పూర్తి చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

కృష్ణావతారంలో జగన్నాథస్వామి


అనకాపల్లిలో కృష్ణావతారంలో స్వామివారు

అనకాపల్లి టౌన్, జూలై 4(ఆంధ్ర జ్యోతి) : పట్టణంలోని గూడ్స్ షెడ్డు వద్ద గల ఇంద్రజ్యుమ్న మందిరంలో కొలువుదీరిన సుభద్ర, బలభద్ర, జగన్నాథస్వామి శుక్రవారం కృష్ణావతారంలో దర్శనమిచ్చారు. వేకువజామున అర్చకులు విశేష అలంకరణలు, పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఇదిలావుంటే, స్వామిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి, ఈవో బి. మురళీ, సభ్యులు స్వాగతం పలికారు. అలాగే, కశింకోట వేణుగోపాలస్వామి ఆలయంలో కొలువుదీరిన జగన్నాథ స్వామివారు కృష్ణావతారంలో దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

నూకాంబిక సేవలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్


అమ్మవారికి పట్టు వస్త్రాలు తెస్తున్న మాధవ్ దంపతులు

అనకాపల్లి టౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఉత్తరాంధ్రుల ఆరాధ్య దేవత అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వీరికి ఈవో కె.ఎల్.సుధారాణి, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, మాజీ చైర్మన్ పీలా నాగశ్రీను, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు స్వాగతం పలికారు. అనంతరం బాలాలయంలోని అమ్మవారికి మాధవ్ దంపతులు పట్టువస్త్రాలను సమర్పించారు. కూటమి నాయకులతో పాటు బీజేపీ నాయకులు పొన్నగంటి అప్పారావు, గంగుపాం నాగేశ్వరరావు, రామకృష్ణ, కొణతాల అప్పలరాజు, భక్త సాయిరాం, కొండబాబు పాల్గొన్నారు.


అనకాపల్లిలో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

విప్లవ వీరుడికి వందనం

▸▸ వాడవాడలా అల్లూరి జయంతి ▸▸ గూడ్స్‌షెడ్డు వద్ద గల విగ్రహానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ అంజలి



గూడ్స్‌షెడ్డు వద్ద గల అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ బుద్ద, జనసేన పార్టీ నాయకులు

అనకాపల్లి టౌన్/తుమ్మపాల, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ పాలకులను ఎదురించి పోరాడిన ధీశాలి అల్లూరి సీతారామరాజు అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. అల్లూరి జయంతి సందర్భంగా పట్టణంలోని గూడ్స్‌షెడ్డు వద్ద గల ఆయన విగ్రహానికి శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి తరం యువత అల్లూరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీజేపీ నాయకులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, వర్మ, సాయిరాం, కర్రి రామకృష్ణ, బి.నాగేశ్వరరావు, గొంతిన భక్తసాయిరాం, మారిశెట్టి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే గూడ్స్‌షెడ్డు వద్ద గల అల్లూరి విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి ఆశయ సాధనకు అంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులు కోట్ని రామకృష్ణ, కుప్పిలి జగన్మోహనరావు, బోడి వెంకటరావు, కాండ్రేగుల సత్యనారాయణ, మళ్ల గణేష్, పొలిమేర నాయుడు, పిళ్లా తారకేసు, కూరాకుల భారతి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఇదే విగ్రహానికి జనసేన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూలం గోపి, తదితరులు పాల్గొన్నారు. అలాగే తుమ్మపాలలో గల అల్లూరి విగ్రహానికి జనసేన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కొత్తూరు ఏఎంఏఎల్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జయబాబు మాట్లాడుతూ అల్లూరి పోరాట స్ఫూర్తి నేటి భావితరాలకు ఆదర్శమన్నారు. అదేవిధంగా సీపీఐ కార్యాలయంలో జరిగిన అల్లూరి జయంతిలో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో పి.ఆశాజ్యోతి, ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, జనసేన , సీపీఐ నాయకులు పాల్గొన్నారు.


అనకాపల్లి ఎంపీడీవో కార్యాలయంలో...

కశింకోట మండలంలో...

కశింకోట : మండల కేంద్రం కశింకోటలో అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు కప్పిరి తాతారావు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు కాండ్రేగుల సూర్యారావు, శ్రీను, దేవర బాబూరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.


సబ్బవరంలో అంజలి ఘటిస్తున్న టీడీపీ నాయకులు

అనకాపల్లి నుంచి దూర ప్రాంతాలకు ఎక్స్‌ప్రెస్ సర్వీసులు

▸▸ ఆర్టీసీ డీపీటీవో ప్రవీణ



అనకాపల్లి టౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రం అనకాపల్లి నుంచి దూర ప్రాంతాలకు ఎక్స్‌ప్రెస్ సర్వీసులు నడిపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు ఆర్టీసీ డీపీటీవో వి.ప్రవీణ తెలిపారు. శుక్రవారం ఆమె 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ ప్రయాణికులకు వేళకు బస్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే కాంప్లెక్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఇతర డిపోల నుంచి వచ్చే ఎక్స్‌ప్రెస్ బస్సులు అనకాపల్లి కాంప్లెక్స్‌కు వచ్చే విధంగా ఈడీతో సంప్రదించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. నర్సీపట్నం డిపోలో 93 సర్వీసులు, అనకాపల్లి డిపోలో 90 సర్వీసులు ఉన్నాయన్నారు. రోజుకి ఈ రెండు డిపోల నుంచి రూ.29 లక్షల వరకు ఆదాయం వస్తుందన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ప్రయాణంపై ఇంకా గైడ్‌లైన్స్ రావాల్సి ఉందని ఆమె వివరించారు. రైల్వే స్టేషన్ మీదుగా బస్సులు నడిపేందుకు గతంలో తాను డీఎంగా పని చేసినప్పుడు చర్యలు తీసుకున్నామని, అయితే ప్రయాణికులు ఎవరూ బస్సు ప్రయాణం చేసే పరిస్థితి కనిపించలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కొత్త బస్సులు భవిష్యత్తులో అనకాపల్లి జిల్లాకు వచ్చే అవకాశముందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వర్షాలు కురిసేటప్పుడు కాంప్లెక్స్ ఆవరణ చెరువును తలపిస్తుందని ఆమె దృష్టికి తీసుకు వెళ్లగా, ఈ అంశాన్ని గతంలో కూడా జీవీఎంసీ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. జీవీఎంసీ కాలువ ఎత్తులో ఉండడం, కాంప్లెక్స్ కాలువ పల్లంగా ఉండడం వల వర్షాలు కురిసే సమయంలో నీరు నిల్వ ఉండిపోతుందని చెప్పారు. అయినప్పటికీ మోటారు ద్వారా నీటిని తొలగిస్తున్నామన్నారు. ఏదిఏమైనా ప్రయాణికులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నదే తమ లక్ష్యంగా పేర్కొన్నారు.

కార్మిక సమ్మె విజయవంతానికి సీఐటీయూ జీపుజాత

పరవాడ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె ఈ నెల తొమ్మిదో తేదీన జరగనున్న నేపథ్యంలో విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం జీపుజాతను లంకెలపాలెం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె.లోకనాథం మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలు చేయాలని, పోరాటాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్పు చేసే చర్యలను విరమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకరరావు, ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ, నాయకులు కె.పోతునాయుడు, కె.వెంకటరావు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో బహుళ ప్రయోజనాలు

తుమ్మపాల, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి వ్యవసాయంతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని వ్యవసాయ శాఖ మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ సిరసపల్లి అప్పలరాజు అన్నారు. ప్రకృతి వ్యవసాయంపై దిబ్బపాలెంలో శుక్రవారం రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. విత్తనశుద్ధి చేసుకోవడం వలన వరికి తెగుళ్లు సోకవని వివరించారు. రైతులంతా ప్రకృతి వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

'7న ఎన్టీఆర్ యూనివర్సిటీ ముట్టడి'

అనకాపల్లి టౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈ నెల ఏడో తేదీన విజయవాడలోని ఎన్టీఆర్ యూనివర్సిటీని ముట్టడించనున్నామని వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బి.హేమంత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మెడికల్ కళాశాలను పబ్లిక్, ప్రైవేటు పార్టనర్‌షిప్ విధానంలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. ఈ సమావేశంలో సాయి, రాజా, అప్పలనాయుడు పాల్గొన్నారు.

'ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లండి'


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న గుడివాడ అమర్‌నాథ్

సబ్బవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఇక్కడ ఏర్పాటైన వైసీపీ పెందుర్తి నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. తప్పుడు హామీలు ఇచ్చి కూటమి నాయకులు అధికారంలోకి వచ్చారని విమర్శించారు. ఎన్నికల ముందు చంద్రబాబు. పవన్ కల్యాణ్ విడుదల చేసి మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. అనకాపల్లి జిల్లా పరిశీలకురాలు శోభా హైమావతి మాట్లాడుతూ పార్టీ బలోపేతమే అందరి లక్ష్యం కావాలన్నారు. మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అధ్యక్షతన జరిగి ఈ సమావేశంలో పార్టీ నాయకులు బోకం రామునాయుడు, కొటాన రాము, పైల శ్రీనివాసరావు, సన్యాసిరాజు, గండి రవికుమార్, బైలపూడి జయరాం, పాలిశెట్టి సురేశ్‌రాజ్, నదియా, గండ్రెడ్డి మహాలక్ష్మినాయుడు చొప్పా నాగరాజు, శరగడం చిన అప్పలనాయుడు, యడ్ల నాయుడు, వడ్డాది అప్పలరాజు, రాపేటి రాము తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం సమ ప్రాధాన్యం

▸▸ తెలుగుదేశం పార్టీ నాయకులు వెల్లడి

▸▸ ఏడాది పాలనలో ప్రగతిపై ఇంటింటికీ వెళ్లి కరపత్రాల పంపిణీ


చేపల బజార్‌లో మహిళకు పథకాలు వివరిస్తున్న నాగజగదీశ్వరరావు


మాకవరంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న పీలా గోవింద

అనకాపల్లి టౌన్/తుమ్మపాల, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తున్నట్టు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు తెలిపారు. సుపరిపాలనలో ముందడుగు కార్యక్రమంలో భాగంగా 84వ వార్డు చేపల బజారులో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి చేపల వ్యాపారుల సమస్యలు తెలుసుకున్నారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారుల జీవన భృతి కింద రూ.20 వేలు ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. టీడీపీ నాయకులు బోడి వెంకటరావు, కుప్పిలి జగన్మోహనరావు, పిళ్లా తారకేసు, కాండ్రేగుల జగదీష్, శ్రీకాకుళం గణపతి, రేబాక లోవరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే, 81వ వార్డు పరిధి గవరపాలెం యల్లపువారివీధిలో గవర కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మళ్ల సురేంద్ర ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను మహిళలు పంపిణీ చేశారు. ఏడాది పాలనలో సాధించిన విజయాలను వివరించారు. ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డొక్కా నాగభూషణం, నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, మారిశెట్టి శంకరరావు, యల్లపు జగన్నాథరావు, కాండ్రేగుల సత్యనారాయణ, పీలా రమణరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే కశింకోట మండలం నర్సింగబిల్లిలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ పాల్గొని ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మజ్జి కుమార్, షేక్ దుర్గా, నాయుడు, కోన సత్తిబాబు, వేగి దొరబాబు, లోవ అప్పారావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే, మార్టూరు, మాకవరం గ్రామాల్లో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. అనంతరం పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, టీడీపీ మండల అధ్యక్షుడు కర్రి బాబి, నాయకులు మొయ్య నూకరాజు, చెక్కల శ్రీనివాసరావు, సైనిక్, కరణం శ్రీనివాసరావు, బత్తుల రమేష్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.


డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో నారాయణమూర్తి

చెత్త సేకరణలో నిర్లక్ష్యాన్ని సహించం

▸▸ జడ్పీ సీఈవో నారాయణమూర్తి

కశింకోట (తుమ్మపాల), జూలై 4 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో చెత్త సేకరణ విషయంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని జడ్పీ సీఈవో పి.నారాయణమూర్తి హెచ్చరించారు. మండలంలోని బయ్యవరం గ్రామాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా చెత్త సేకరణ విధానం, డంపింగ్ యార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ గ్రామాల పరిశుభ్రత విషయంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇళ్ల నుంచి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి తరలించే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. అలాగే మంచినీటి ట్యాంకులు ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. గ్రామంలో పరిస్థితులపై పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవో తోటారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఈయూ ఆధ్వర్యంలో కార్మికుల ధర్నా


డిపో ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

అనకాపల్లి టౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : అపరిష్కృతంగా ఉన్న సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని, పదోన్నతుల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, 1/2019 సర్క్యులర్ పూర్తిస్థాయిలో అమలు జరగాలని, ఉద్యోగుల కొరత తీర్చాలని, కొత్త బస్సులు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంప్లాయీస్ యూనియన్ అనకాపల్లి డిపో కార్యదర్శి జీవీ రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు డీఎల్ రాజు, జిల్లా జాయింట్ సెక్రటరీ వైవీఎస్ కుమార్, జిల్లా ఏపీ ఎన్జీవో అమరావతి మహిళా కార్యదర్శి కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'సేవల్లో అనకాపల్లి రోటరీ క్లబ్‌కు గుర్తింపు'

అనకాపల్లి టౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : సేవా కార్యక్రమాల నిర్వహణలో అనకాపల్లి రోటరీ క్లబ్‌కు రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని రోటరీ జిల్లా గవర్నర్ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి అన్నారు. స్థానిక న్యూకాలనీలోని రోటరీ కల్యాణ మండపంలో కమిటీ అధ్యక్షునిగా బుద్ద శ్రీనివాసరావు, కార్యదర్శిగా కేవీపీఎస్ ప్రకాశరావులు జిల్లా గవర్నర్ సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ అనకాపల్లిలో క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రూరల్ ప్రాంతాల్లోని అవసరాలను గుర్తించి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు జె.నాగేంద్రరాజు, ఎస్.రాజేష్‌కుమార్, అనిల్, అచ్యుత రామయ్య, కోలపర్తి కన్నబాబు, గౌరీపతి, బుద్ద రామకృష్ణ, బుద్ద సత్యనారాయణ, పి. రాజేశ్వరప్రసాద్, అల్లెపు కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ప్రిన్సిపాల్‌కు యూటీఎఫ్ నేతల పరామర్శ

అనకాపల్లి టౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి శారదా కాలనీలో నివాసముంటున్న వడ్డాది కేజీబీవీ ప్రిన్సిపాల్ అన్నపూర్ణను యూటీఎఫ్ సీనియర్ నాయకులు కోరెడ్ల విజయగౌరి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రిన్సిపాల్‌పై వేధింపులు శోచనీయమన్నారు. ఇందుకు కారకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమె వెంట యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ జేఏసీ నాయకులు వీవీ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

లారీ బోల్తా.. తప్పిన పెను ప్రమాదం

లంకెలపాలెం, జూలై 4 (ఆంధ్ర జ్యోతి) : లంకెలపాలెం నుంచి సబ్బవరం వెళ్లే రోడ్డు కన్నూరు సమీపం లో ఓ లారీ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలివి. లంకెలపాలెం నుంచి క్రషర్ బుగ్గి లోడుతో సబ్బవరం లారీ వెళుతోంది. కన్నూరు వచ్చే సరికి ఎదురుగా వస్తున్న ట్రాలర్‌ను తప్పించే క్రమంలో అదుపు తప్పి ముళ్ల పొదల్లో బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. లారీ విద్యుత్ స్తంభాన్ని అనుకొని పడినప్పటికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.


ముళ్ల పొదల్లో బోల్తా లారీ

గుండిచా ఆలయ పునర్నిర్మాణానికి వినతి

తుమ్మపాల, జూలై 4 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లిలోని గూడ్స్ షెడ్డు వద్ద గల ఇంద్రజ్యుమ్న హాల్ వద్ద గల గుండిచా ఆలయాన్ని పునర్నిర్మించాలని బీఎస్పీ నాయకుడు సూదికొండ మాణిక్యాలరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం దేవదాయ శాఖ అధికారిణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశిష్ట చరిత్ర కలిగిన గుండిచా ఆలయం శిథిలావస్థకు చేరుకుందన్నారు. జగన్నాథ రథయాత్ర సందర్భంగా ప్రస్తుతం ఈ ఆలయంలో ప్రతి రోజూ ప్రత్యేక పూజలు జరుగుతున్నాయన్నారు. ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందన్నారు. తక్షణమే దేవదాయ శాఖ అధికారులు ఈ సమస్యపై స్పందించాల్సిందిగా కోరారు.

వెంకన్న గిరి ప్రదక్షిణ రేపు



పరవాడ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఈ.బోనంగి ఫార్మా పునరావాస కాలనీ కొండపై కొలువైన అభయ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి తొలిసారిగా గిరి ప్రదక్షిణను నిర్వహించనున్నారు. ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ రోజు సాయంత్రం 4.05 గంటలకు స్వామివారి పాదాల నుంచి ఈ వేడుక ప్రారంభం కానుందని నిర్వాహకులు తెలిపారు. గిరి ప్రదక్షిణ గౌతు లచ్చన్ననగర్, పెట్రోల్ బంక్, మండల పరిషత్ జంక్షన్‌ల గుండా ఈ.బోనంగి ఆంజనేయస్వామి ఆలయం, బీకే స్టీల్ పరిశ్రమ, ఫార్మాసిటీ కాలనీ మీదుగా స్వామివారి పాదాలకు చేరుకుంటుందని తెలిపారు. పరవాడ, పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాల్సిందిగా వారు కోరారు.

'ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన విద్య'


విద్యార్థులకు అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్

పరవాడ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన జరుగుతుందని జీవీఎంసీ 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ అన్నారు. దేశపాత్రునిపాలెం హైస్కూల్‌లో సర్వేపల్లి రాధాకృష్ణన్ మిత్ర పథకం కిట్లను శుక్రవారం పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులంతా కష్టపడి చదివి మంచి ప్రయోజకులుగా ఎదగాలన్నారు. కూటమి నాయకులు పిళ్లా శివకృష్ణ, శివకుమార్, సంజీవమ్మ, రమేష్, శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

డెంగ్యూపై అప్రమత్తంగా ఉండాలి


ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

తుమ్మపాల, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : డెంగ్యూపై ప్రజలు అప్రమత్తంగా ఉండా లని వైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌రావు సూచించారు. డెంగ్యూ మాసోత్సవాల్లో భాగంగా తుమ్మపాలలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ఇళ్ల పరిసరాల వద్ద పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.


కొయ్యూరు: రాజేంద్రపాలెం అల్లూరి స్మారక మందిరంలో నివాళులర్పిస్తున్న తహసీల్దారు, ఎంపీడీవో తదితరులు


మంపలో సీతారామరాజు స్థూపం వద్ద నివాళి..


పాడేరు ఐటీడీఏ ఎదుట ఏపీవో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో..

మన్యం వీరుడికి ఘన నివాళి

» వాడవాడలా అల్లూరి 128వ జయంతి వేడుకలు

కొయ్యూరు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): గిరిజనుల్లో జాతీయోద్యమ జ్వాలను రగిలించిన అల్లూరి సీతారామరాజు మహనీయులని స్థానిక ఎంపీడీవో జీడీవీ ప్రసాద్, జీసీసీ మాజీ చైర్మన్ ఎంవీవీ ప్రసాద్, గిరిజన సంఘం తదితర నేతలు పేర్కొన్నారు. అల్లూరి 128వ జయంతి వేడుకలను శుక్రవారం మంప, రాజేంద్రపాలెం అల్లూరి స్మారక మందిరాల ఆవరణల్లో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అల్లూరి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే, రాజేంద్రపాలెంలో టీడీపీ నేత ఎంవీవీ ప్రసాద్ నివాళి అర్పించారు. అల్లూరి యూత్, వివిధ పార్టీల నేతలు, గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతల ఆధ్వర్యంలో రాజేంద్రపాలెం మండల పరిషత్ కార్యాలయం, బూదరాళ్ళ కూడలి, కొయ్యూరు, మంపల్లోని విగ్రహాలకు నివాళి అర్పించారు. శరభన్నపాలెం సమీప నడింపాలెం గ్రామంలో అల్లూరి అనుచరులు గాం గంటం దొర, మల్లుదొర అల్లూరి విగ్రహాలకు విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో గాం గంటందొర కుటుంబీకులు నివాళి అర్పించారు. మంపలో అల్లూరి స్మారక స్థూపం, కూడలిలోని విగ్రహం వద్ద ఎంపీటీసీ మాజీ సభ్యుడు శివరామరాజు గ్రామస్థులతో కలసి నివాళులర్పించారు. కొమ్మిక బాలికల ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుడు శ్యామల వీర్రాజు ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దారు కార్యాలయ డీటీ కుమారస్వామి, వీఆర్‌వోలు,రాజేంద్రపాలెం, కొయ్యూరు, మంప సర్పంచ్‌లు సింహాద్రి, బాలరాజు, టీడీపీ నేతలు బఖీర్‌ఖాన్, మాకాడ బూర్గులయ్య, సీపీఐ, సీపీఎం నేతలు ఎస్. సూరిబాబు పాల్గొన్నారు.

పాడేరులో..

పాడేరురూరల్: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయంలో ఏపీవో ఎం.వెంకటేశ్వరరావు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అల్లూరి ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఎం.హేమలత, బొంజుబాబు, ఎస్.సీతారామయ్య, పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు మండలంలో కిండంగి పంచాయతీ నక్కలపుట్టులో అల్లూరి విగ్రహానికి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ప్రిన్సిపాల్ వనుము చిట్టిబ్బాయి ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలోని ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి వైస్ ప్రిన్సిపాల్ టీఎన్.రసూల్, అధ్యాపకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి.గౌరీశంకరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సీపీఐ నాయకులు అమర్, రాజబాబు తదితరులు నక్కలపుట్టులో అల్లూరి విగ్రహానికి నివాళులర్పించారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తిరుపల్లి యోగి ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి.కిరణ్‌కుమార్, ఎ.ఆనంద్, జయకుమార్, నవీన్, చిన్నబ్బాయి, పంతులు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

జి.మాడుగుల: జి.మాడుగుల పంచాయతీ సాడేకు కాలనీలో టీడీపీ మండల అధ్యక్షుడు వంతాల కొండలరావు అల్లూరికి నివాళులర్పించారు. అల్లూరి సేవా సంఘం నాయకులు ఎస్.చంటిబాబు, ఎన్.లక్ష్మీనాయుడు, సంజీవరావు, రమణబాబు, సత్యవతి, చిన్నబ్బాయి, కూటమి నాయకుడు వి.సతీశ్‌పడాల్, శాంతికుమారి పాల్గొన్నారు.

చింతపల్లిలో..

చింతపల్లి: స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరి పోరాట పటిమ చిరస్మరణీయమని స్థానిక ఎంపీపీ కోరాబు అనుషదేవి అన్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి, శాస్త్రవేత్తలు, పాత బస్ స్టాండ్‌లో తహసీల్దార్ టి.రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సీఐ ఎం. వినోద్ బాబు, ఎస్ఐ వెంకటేశ్వరరావు, మండల పరిషత్‌లో ఎంపీపీ, మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత, ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం యూఏ నరసింహరావు, ఉపాధ్యాయుడు చింతర్ల విద్యాసాగర్, వ్యవసాయ కార్యాలయ ఆవరణలో గిరిజన సంఘం నేతలు బోనంగి చిన్నయ్య పడాల్, పాంగి ధనుంజయ్, సాగిని చిరంజీవి అల్లూరికి నివాళి అర్పించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ కె. బయ్యపురెడ్డి, డాక్టర్ బాలహుస్సేన్ రెడ్డి, డాక్టర్ వెంకటేశ్ బాబు, బీఎన్ సందీప్ నాయక్, జోగారావు, డిప్యూటీ ఎంపీడీవో సీతామహాలక్ష్మి, పాల్గొన్నారు.

సీలేరు:సీలేరులో ఎస్టీ, ఎస్సీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్లూరి జయంతి జరిగింది. ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్సు సూపరింటెండెంట్ ఇంజనీర్ బి చంద్రశేఖర్‌రెడ్డి, ఇంజనీర్లు అల్లూరి విగ్రహానికి పూలమాలు వేశారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ లు అప్పలనాయుడు, శ్రీనివాసరావు, ఏఈలు సురేశ్, శ్రీనివాస్, అనుదీప్, అకౌంట్స్ ఆఫీసర్ ఈవీవీ సత్యనారాయణ, జేఏఓ వై సత్తిబాబు, వైస్ సర్పంచ్ కె వల్లీప్రసాద్ కూటమి నాయకులు కె సన్యాసిరావు, కె అప్పలరాజు, డీసీసీ కార్యదర్శ కారే శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ సంఘం అధ్యక్షుడు నాగరాజు, నాయకులు రాంబాబు, శివ తదితర్లు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో అల్లూరి యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎంపీయూపీ పాఠశాలలో అల్లూరి చిత్రపటానికి టీడీపీ నేత ముక్కలి కల్యాణి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు రీమల రాజేశ్వరి, హెచ్ఎం దొండ వెంకట కాలేశ్వరరావు, జనసేన మండల ఉపాధ్యక్షుడు బత్తుల సిద్ధార్థ్ మార్కు, బీజేపీ నాయకుడు కాకూరి శేఖర్ పాల్గొన్నారు.


సీలేరులో అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెన్‌కో అధికారులు


పాడేరులో ఏబీవీపీ నాయకులు, ప్రభుత్వ డిగ్రీకళాశాలలో నివాళి


చింతపల్లిలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ, నాయకులు, అధికారులు


జి.కె.వీధిలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న యుజవన సంఘ నేత


డుంబ్రిగూడలో..

డుంబ్రిగూడ: మండల కేంద్రంలో అల్లూరి యూత్, టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో అల్లూరి జయంతి నిర్వహించారు. అల్లూరి స్ఫూర్తితో గిరిజన చట్టాలు, హక్కులను కాపాడుకుందామని ప్రతిజ్ఞ చేశారు. సూర్యప్రకాష్, సుబ్బారావు, స్వామి అర్జున్, నవసూర్య, బాలరాజు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

'టూరిజం ప్రైవేటుకిస్తే ప్రతిఘటిస్తాం'


అరకులోయలో రిసార్ట్ ఎదుట టూరిజం కార్మికులు, సీఐటీయూ ప్రతినిధుల నిరసన

అరకులోయ, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఏపీ టూరిజం కార్పొరేషన్ పరిధిలోని గిరిజన ప్రాంతంలోని టూరిజం ప్రాజెక్టులను ప్రైవేటీకరిస్తే ప్రతిఘటన తప్పదని ఏపీ టూరిజం కాంట్రాక్టు, మేన్‌పవర్, డైలీవేజ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గంగరాజు, సీఐటీయూ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. శుక్రవారం అరకులోయలో ఉన్న టూరిజం రిసార్ట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1/70 చట్టం ఏజెన్సీ ప్రాంతంలో అమల్లో ఉన్నందున టూరిజం ప్రాజెక్టులను ప్రైవేట్ పరం చేయడం తగదన్నారు. ప్రస్తుతం యూనిట్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు, మేన్‌పవర్, డైలీవేజ్ వర్కర్లను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అంజలిరావు, బాబూరావు, ధర్మ, సురేశ్, సంజీవరావు, లక్ష్మి, బుద్ధు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డులో నిలిచిన ట్రాఫిక్


అద్దరవీధి వద్ద గోతిలో కూరుకుపోయిన లారీ

గూడెంకొత్తవీధి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): సీలేరు-జీకే వీధి ప్రధాన రహదారి అద్దరవీధిలో ఒడిశా వెళుతున్న లారీ శుక్రవారం కూరుకుపోయింది. దీంతో ఈ మార్గంలో మూడు గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించే ప్రయత్నంలో ఇటీవల బీఎస్ఎన్ఎల్ కేబుల్ నిర్మాణం కోసం రహదారి పక్కన తీసిన గోతిలో సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ దిగిపోయింది. దీంతో సాయంత్రం ఐదు నుంచి రాత్రి 8 వరకు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. తర్వాత ఎక్స్‌కవేటర్‌తో లారీని బయటకు తీసి రాకపోకలు పునరుద్ధరించారు.

అధ్వాన రోడ్డుతో అవస్థలు


చిమిటి గ్రామ సమీపంలోని బురదలో చిక్కుకున్న ఆటో

అనంతగిరి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): గత ఐదురోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా మండలంలోని మట్టిరోడ్లన్నీ బురదమయంగా మారడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. పెదబిడ్డ పంచాయతీ చిమిటి గ్రామానికి మట్టిరోడ్డు ఇటీవల కురుస్తున్న వర్షాలకు చిత్తడిగామారింది. దీంతో ప్రయాణాలకు గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది.. బురదలో వాహనాలు చిక్కుకుంటున్నాయి. అధికారులు తమ గ్రామానికి పూర్తిస్థాయిలో రహదారి సౌకర్యం కల్పించాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

టీడీపీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడు శివరామకృష్ణ

అరకులోయ, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కూటమి ఏడాదిలో అందించిన అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలకు వివరించాలని టీడీపీ అరకు అసంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడు కరణం శివరామకృష్ణ పార్టీ శ్రేణులకు సూచించారు. సుపరిపాలనలో ఏడాది కార్యక్రమంపై శుక్రవారం అరకులోయలో ఓ ప్రైవేట్ రిసార్టులో నియోజకవర్గ ఇన్‌చార్జి దొన్నుదొరతో కలిసి విలేకర్లతో శివరామకృష్ణ మాట్లాడారు. ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో సంక్షేమ పథకాలు ఏమేరకు అమలుచేసింది, అభివృద్ధి పనుల వివరాలను ప్రజలకు తెలియజేసి వారి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. దొన్నుదొర మాట్లాడుతూ పార్టీఅధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పింఛన్ల సొమ్ము పెంపు, పిల్లలకు తల్లికివందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇలా ఎన్నో అందిస్తున్నారు. త్వరలో మహిళలకు ఉచితబస్సు సౌకర్యం అమల్లోకి రానుందన్నారు. సమావేశంలో టీడీపీ డుంబ్రిగుడ మండల అధ్యక్షుడు ఆనంద్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కుమార్, నాయకులు పాల్గొన్నారు.

డుంబ్రిగూడ: రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని టీడీపీ అరకు నియోజకవర్గ పరిశీలకుడు కరణం శివరామకృష్ణ తెలిపారు. మండలంలోని కొర్రాయి, సాగర పంచాయితీల పరిధిలో చిన అంజోడ, బోందుగూడా గ్రామాల్లో విజయనగరం ఆర్సీ జోన్ ఛైర్మన్ సియ్యారి దొన్నుదొర ఆధ్వర్యంలో సుపరిపాలనలో ఏడాది కార్య క్రమం నిర్వహించారు. గత వైసీపీ ప్రభుత్వం గిరిజనులను విస్మరించిందని, దోచుకోవడమే లక్ష్యంగా పనిచేసిందని ఆయన ఈ సందర్భంగా విమర్శించారు. నిధుల దారి మళ్లించి పంచాయితీల అభివృద్ధిని కుంటుపడేలా చేసిన ఘన జగన్ ప్రభుత్వానికే దక్కుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొములు, ఆనంద్, లక్ష్మి, క్లస్టర్ ఇన్‌చార్జిలు నాగరాజు, సుబ్బారావు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.


కొర్రాయి గ్రామంలో కరపత్రం అందిస్తున్న శివరామకృష్ణ, దొన్నుదొర


కొర్రాయి గ్రామంలో కరపత్రం అందిస్తున్న శివరామకృష్ణ, దొన్నుదొర

జి.మాడుగుల : కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనలోప్రజలు సంతోషం గా ఉన్నారని టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. శుక్రవారం మండలంలోని గాంధీనగర్, పెదలంక గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వంతాల కొండలరావు, ప్రధాన కార్యదర్శి కిముడు కల్యాణం, పాటి భీంబాబు, ఎస్.నాగబ్బాయి, కె.పిన్నయ్యదొర, వి.చిరంజీవినాయుడు, జి.శాంతికుమారి, ప్రసాద్, ఆర్.కొండబాబు, రమణమూర్తి,కె.శ్రీను కెవివిఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాడేరురూరల్: కూటమి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి, గిరిజన సంక్షేమం జరిగిందని టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేశ్‌నాయుడు అన్నారు. శుక్రవారంసంతబయలు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఎం.మణికుమారి, జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ వి.కాంతమ్మ, నాయకులు కోడా వెంకట సురేశ్‌కుమార్,శోభ శ్రీను, బిగురువులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీలో రన్నర్స్‌గా పాడేరు ఎంసీసీ క్లబ్


స్పీకర్ అయ్యన్న , మంత్రులనుంచి బహుమతి అందుకుంటున్న జట్టు

పాడేరురూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని కొయ్యూరు మండలంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో పాడేరుకు చెందిన ఎంసీసీ క్రికెట్ క్లబ్ క్రీడాకారులు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈసందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు, హోం మంత్రి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం. రమేశ్, కలెక్టర్ దినేష్‌కుమార్‌నుంచి శుక్రవారం రూ. 30 వేల, ట్రోఫీని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు, పాడేరు టీమ్ కెప్టెన్ కె.నాగేంద్రబాబు, వైస్ కెప్టెన్ కోటపాడు శేషు, సునీల్, మౌనిక, సురేశ్, కిరణ్, దీపక్, బాబీ, సంహ పాల్గొన్నారు.

హమ్మయ్య.. వర్షం పడలేదు

» మన్యం వాసులు ఊరట

పాడేరు, జూలై 4(ఆంధ్రజ్యోతి): వారం రోజులుగా మన్యంలో ఎడతెరిపి లేని వర్షాలతో అల్లాడిన జనం శుక్రవారం వాన జాడ లేకపోవడంతో ఊరట చెందారు. ఏజెన్సీ వ్యాప్తంగా ఈదురుగాలులతో కూడిన వర్షాలతో జన జీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా ఎడతెరిపి లేని వర్షాలతో పలు మండలాల్లో గెడ్డలు, వాగులు ఉధృతంగా ప్రవహించడంతో గెడ్డల అవతల ఉన్న జనం ఊళ్లలకే పరిమితమయ్యారు. చివరకు ఖరీఫ్ వ్యవసాయ పనులు సైతం చేసుకోలేకపోయారు. బంగాళాఖాతంలోని ఉపరితల ఆవర్తన ప్రభావం తగ్గడంతో ఏజెన్సీలో శుక్రవారం ఎండ కాయనప్పటికీ వర్షం కురవలేదు.

మోస్తరుగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు

ఏజెన్సీలో శుక్రవారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఒక మోస్తరుగా నమోదవుతున్నాయి. కొయ్యూరులో 30.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా అనంతగిరిలో 24.6, చింతపల్లిలో 22.8, జీకేవీధిలో 23.4, డుంబ్రిగుడలో 23.2, అరకులోయ, ముంచంగిపుట్టులో 23.1, పెదబయలులో 22.8, పాడరులో 22.6, జి.మాడుగులలో 21.0 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

హైడ్రో పవర్ ప్రాజెక్టు జీవో ప్రతులు దహనం

పాడేరురూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పెసా గ్రామ సభల అనుమతి లేకుండా ప్రభుత్వం ఇచ్చిన పెదకోట హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దు చేయాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు. హైడ్రో ప్రాజెక్టుపై జారీచేసిన జీవో 51 ప్రతులను శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదకోట హైడ్రో పవర్ ప్రాజెక్టు కెపాసిటీ 1,800 మెగా వాట్లకు పెంచడమే కాకుండా స్థానిక వాగు నుంచి 16.54 ఎంసీఎం నీటిని తరలించేందుకు అనుమతిచ్చిందన్నారు. ఇవన్నీ ఆదివాసీ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు కె.నర్సయ్య, కె. సత్యనారాయణ, కె.బాలయ్య, శ్రీను, వరహాలబాబు, చిన్నారావు, కార్తీక్, మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు.

శత శాతం హాజరు తప్పనిసరి: డీఈవో


ఎంఈవో కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఈవో బ్రహ్మాజీరావు

డుంబ్రిగూడ, జూలై 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల హాజరు శత శాతం నమోదయ్యేలాచూడాలని డీఈవో బ్రహ్మాజీరావు ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం స్థానిక ఎంఈవో కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ చేశారు. ఉదయం 9.30 లోపు కచ్చితంగా ముఖ ఆధారిత హాజరు వేసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంఈవో సుందరరావు, సీఆర్పీ నాగేంద్ర, ఎంఐసీ నారాయణ పాల్గొన్నారు

సీలేరు జడ్పీ హైస్కూల్ తనిఖీ

సీలేరు, జూలై 4 , (ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ హైస్కూల్‌ను జీకేవీధి తహసీల్థార్ రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఉపాధ్యాయులు వివరాలపై ఆరా తీశారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. తల్లికి వందనం పథకం ద్వారా ఎంత మందికి లబ్ధి చేకూరిందో వివరాలు తెలుసుకున్నారు. హాజరు శాతం తక్కువగా ఉంటే పథకాలు వర్తించవని తెలిపారు.

ఈదురు గాలుల బీభత్సం

» ఎగువన వర్షాలకు పొంగి ప్రవహిస్తున్న గెడ్డలు


ఒడిశా సరిహద్దు దొరగూడ వద్ద వాగు దాటుతున్న గిరిజనులు

ముంచంగిపుట్టు, జూలై 4 (ఆంధ్రజ్యోతి):మండలంలోని శుక్రవారం ఈదురు గాలుల బీభత్సం సృష్టించాయి. దీంతో విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. పలు ఇళ్లపైకప్పు ఎగిరిపోవడం గిరిజనులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఏనుగురాయి పంచాయతీ అలడమూల గ్రామంలో విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. బుంగాపుట్టు పంచాయతీ రంగినిగూడలోని ఓ గిరిజనుడికి చెందిన ఇంటి పైకప్పు ఎగిరిపోవడంతో పాటు గోడలు కూలిపోయింది. బిరిగూడ, ముత్తగుమ్మి, ఉబ్బెంగులు, దొరగూడ గ్రామాల్లో గెడ్డ ఉధృతంగా ప్రవహించడంతో గిరిజనులు రాకపోకలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఈయూ


సమావేశంలో ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, కార్మికులు

పాడేరురూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక డిపో మెయిన్ గేటు వద్ద జిల్లా అధ్యక్షుడు వల్లి, డిపో ప్రెసిడెంట్ జీహెచ్ఎం రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గత ఆరేళ్లగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు ఎప్పుడు వస్తాయో ఎదురుచూస్తూనే.. ఏడాదికి సుమారు 2 వేల మంది రిటైరై నష్టపోతున్నారన్నారు. 2023 జూన్ నుంచి జరగాల్సిన 12వ పీఆర్సీ అమలు కాలేదన్నారు. వెంటనే కమిషన్ వేసి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. డిపో కార్యదర్శి పరమేశ్ , నాయకులు వీసీహెచ్ రావు, కేవీ నాయుడు, గ్యారేజ్ అధ్యక్ష, కార్యదర్శులు విజయ్, నాగేంద్ర, వీవీఆర్ మూర్తి, ఎంవీ బాబు, ఎల్‌వీ కుమారి, ఎం.పూర్ణమ్మ, టి.అన్నపూర్ణ, వరహాలమ్మ, ఆర్ఏ నాయుడు, డీఆర్ బాబు, సోంబాబు, కుమార్, ఆర్ఎం దొర పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన


రక్తదానం చేస్తున్న యువకులు

చింతపల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వంగవీటి మోహన్ రంగ జయంతిని పురస్కరించుకుని స్థానిక యువత ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. శుక్రవారం విశాఖపట్నం ఫస్ట్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 72మంది యువతీ, యువకులు రక్తదానం చేశారు. ఈకార్యక్రమానికి హాజరైన ఎంపీపీ కోరాబు అనుషదేవి, హెచ్‌డబ్ల్యూవో పసుపులేటి వినాయకరావు మాట్లాడుతూ స్థానిక యువత స్వచ్ఛందంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల యువత అధ్యక్షుడు గాజుల శ్రీను, నాయకుడు సుర్ల వీరేంద్ర కుమార్, గ్రామ యువజన సంఘం నాయకులు పైలా శ్రీనివాసరావు, తరుణ్, చిన్న, గడ్డంనాని, బందారు నాయుడు, తాడి రమణ, జోగి, సీపీఎం జిల్లా నాయకుడు బోనంగి చిన్నయ్య పడాల్, పాల్గొన్నారు.

భీసుపురం కాఫీతోటల వద్ద ఉడెన్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి


ఏపీఎఫ్‌డీసీ డివిజనల్ మేనేజర్‌వినతి పత్రమిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు

అనంతగిరి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భీసుపురం కాఫీతోటల వద్ద ఉడెన్‌బ్రిడ్జి నిర్మిస్తే.. స్థానికంగా గిరిజన నిరుద్యోగ యువత ఉపాధి లభిస్తోందని సూచిస్తూ ఏపీఎఫ్‌డీసీ డివిజనల్ మేనేజర్ కృష్ణబాబుకు జడ్పీటీసీ దీసరి గంగరాజు శుక్రవారం వినతిపత్రమిచ్చారు.. మైదాన ప్రాంతం నుంచి మన్యానికి వచ్చే పర్యాటకులు ముఖద్వారమైన భీసుపురం కాఫీతోట 77వ బ్లాక్ వద్ద ఉడెన్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తే ఏపీఎఫ్‌డీసీకి ఆదాయం సమకూరుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలోని మోహన్, తదితరులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌తో మహిళలకు రక్షణ: ఎస్ఐ


అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకటేశ్వరరావు

చింతపల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినుల ఫోన్‌ల్లో శక్తి యాప్ ఉండాలని స్థానిక ఎస్ఐ వెంకటేశ్వరారవు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో విద్యార్థినులకు శక్తి యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వం, పోలీసుశాఖ మహిళల రక్షణ కోసం శక్తి యాప్‌ను రూపొందించినట్లు చెప్పారు. మహిళలు ఈయాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఇన్‌స్టాల్ చేసుకుని, మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకుంటే పోలీసు పర్యవేక్షణ ఉంటుం దన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన

సీలేరు: సీలేరు ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో శుక్రవారం స్థానిక ఎస్ఐ రవీంద్ర పోక్సో చట్టం, శక్తి యాప్‌లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాలతో నష్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

'చింతపల్లి సబ్ డివిజన్ నేతలకు ప్రాధాన్యం కల్పించాలి'

చింతపల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): చింతపల్లి సబ్ డివిజన్‌లోని టీడీపీ నాయకులకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని ఆపార్టీ మాజీ మండలాధ్యక్షుడు బేరా సత్యనారాయణ పడాల్ కోరారు.. శుక్రవారం పార్టీ మండల ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్యతో కలిసి విలేకరుతో మాట్లాడారు. చింతపల్లి, జీకేవీధి, కొయ్యూరు మండలాల్లో టీడీపీకి బలమైన క్యాడర్ ఉందని, చింతపల్లి నియోజక వర్గాన్ని పాడేరులో విలీనం చేయడంతో ఈ ప్రాంత పార్టీ నాయకులకు ప్రాధాన్యం తగ్గిందన్నారు. పార్టీ పదవులు అధికంగా జి.మాడుగుల, పాడేరు ప్రాంత నాయకులకు కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చింతపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్, డైరెక్టర్లను నేటి వరకు భర్తీ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు ఏనుగుల సత్యనారాయణ, బాలకృష్ణ పాల్గొన్నారు.

పచ్చని అందాలు


అరకులోయ- సుంకరమెట్ట మధ్య ఉన్న భల్లుగుడ వద్ద పంటపొలాలు

అరకులోయ, జూలై 4 (ఆంధ్రజ్యోతి): అరకులోయ ప్రకృతి సోయగాలకు నిలయం. ఏ రుతువులోనైనా తన ప్రత్యేకతతో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం కొండలపై మేఘాలు.. చిరుజల్లులు, చల్లని వాతావరణం.. మరోవైపు కొండవాలులో పొలాలు, మధ్యలో పైరు, మరోవైపు వాగులు, వంకల పరవళ్లతో కనువిందు చేస్తున్నాయి. ఇటీవల వర్షాలకు పొలాలన్నీ నీటితో కళకళలాడుతూ కనిపిస్తున్నాయి. పచ్చదనాన్ని నింపుకుని ప్రకృతి కొత్త శోభతో కనిపిస్తున్నాయి.సందర్శకులను ఆహ్వానం పలుకుతోంది.



నర్సీపట్నంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేస్తున్న నాయకులు

వాడవాడలా మన్యం వీరుడి జయంతి వేడుకలు

అల్లూరి సీతారామరాజు చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల పరిధిలోని అన్ని మండలాల్లో అల్లూరి చిత్రపటాలు, విగ్రహాలకు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి పోరాట పటిమను వారు కీర్తించారు.

నర్సీపట్నం/నర్సీపట్నం అర్బన్/మాకవరపాలెం/నాతవరం/గొలుగొండ/కృష్ణాదేవిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లూరి జయంతి సందర్భంగా వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. స్థానిక శాఖాగ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని దమయంతి, ఎన్టీఆర్ మినీ స్టేడియంలో హ్యాపీ, వాకర్స్ క్లబ్ సభ్యులు, సమ్మెలో ఉన్న మునిసిపల్ కార్మికులు అల్లూరికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ధర్మసాగరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో జనసేన నేత ఎస్ఎస్‌జీ దొరబాబు ఆధ్వర్యంలోమొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అలాగే గ్రామంలోని కొత్త కాలనీకి అల్లూరి సీతారామరాజు కాలనీగా పేరు పెట్టారు. కార్యక్రమంలో నాయకులు మీసాల సత్తిబాబు, అద్దేపల్లి గణేశ్, మారిశెట్టి రాజా పాల్గొన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి వీరోచిత పోరాటాన్ని గుర్తు చేశారు. నాయకులు బాలేపల్లి వెంకటరమణ, గొల్లు గురుబాబు పాల్గొన్నారు.

మాకవరపాలెం తహసీల్దార్ కార్యాలయం ముందు అల్లూరి విగ్రహానికి టీడీపీ మండల అధ్యక్షుడు ఆర్‌వై.పాత్రుడు, నాయకులు అల్లు రామునాయుడు, జోగిపాత్రుడు, డి.వెంకటగిరి, లాలం రాము, రుత్తల నాని పూలమాలలు వేశారు. డీటీ నూకరాజు, ఆర్ఐలు, వీఆర్‌వోలు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేశారు. తామరం గ్రామంలో తూర్పు కాపు సంఘం మండల అధ్యక్షుడు జి.హరిబాబు అల్లూరికి నివాళులర్పించారు. నాతవరంలో అల్లూరి విగ్రహానికి ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాతవరంలో సొంత ఖర్చుతో రాష్ట్ర పామ్ ఆయిల్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పైల పోతురాజు అలూర్రి విగ్రహం ఏర్పాటు చేసి దేశభక్తిని చాటుకున్నారని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ఎస్‌విజయ్‌కుమార్, పి.కొండబాబు, జడ్పీటీసీ సభ్యురాలు అప్పలనర్స, సర్పంచ్ జి.రాణి, టీడీపీ జిల్లా రైతు ఉపాధ్యక్షుడు ఇటంశెట్టి సీతారామ్మూర్తి, ఎంఈవో కె.వరహాలబాబు, హైస్కూల్ కమిటీ చైర్మన్ చిటికెల శ్రీను, వర్తక సంఘ అధ్యక్షుడు టి.నాగేశ్వరరావు, హైస్కూల్ హెచ్ఎం కె.సత్యనారాయణ పాల్గొన్నారు. గొలుగొండ మండలంలోని చీడిగుమ్మల గ్రామంలో జడ్పీటీసీ సభ్యుడు సుర్ల వెంకటగిరిబాబు, సీపీఐ నాయకులు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా క్యాదర్శి మాకిరెడ్డి రామునాయుడు, మండల కార్యదర్శి రాధాకృష్ణ, నాయకులు గురుబాబు పాల్గొన్నారు. కృష్ణాదేవిపేట, పాతకృష్ణాదేవిపేట, ఏఎల్‌పురం, చోద్యం తదితర గ్రామాల్లో అల్లూరి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శ్రీహరి, అదనపు ప్రిన్సిపాల్ రుత్తల గంగరాజు, సీపీఐ నాయకులు రామునాయుడు, మేకా సత్యరాయణ, మేకా భాస్కరావు, రాధాకృష్ణ, పాతకృష్ణాదేవిపేట ఉపసర్పంచ్ సహదేముడు పాల్గొన్నారు.

చోడవరం నియోజకవర్గంలో...



గోవాడలో పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

చోడవరం/రోలుగుంట/బుచ్చెయ్యపేట/రావికమతం జూలై 4 (ఆంధ్రజ్యోతి): చోడవరం మండలంలోని గోవాడలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఎండీ వెంకటేశ్వరరావు, ఏడువాక సత్యారావు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యార్థులు అల్లూరికి నివాళులర్పించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సత్యవతి అల్లూరి పోరాట స్ఫూర్తిని వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు రత్నభారతి, బిచ్చమ్మ, మాల్యాద్రి, సమన్వయకర్త నారాయణమూర్తి, అధ్యాపకులు జ్యోతి, లక్ష్మీ మంగమ్మ, కృష్ణారావు, రాధాకృష్ణ, వాసురాజు, సంధ్యశ్రీ, సూర్యవతి, మల్లిబాబు, వెంకటేశ్, రామలక్ష్మి, సరస్వతి పాల్గొన్నారు. రోలుగుంట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే బుచ్చెంపేటలో నవతరం యూత్ అనిమిరెడ్డి రమణ ఆధ్వర్యంలో ఘనంగా అల్లూరి జయంతి నిర్వహించారు. అల్లూరి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. బుచ్చెయ్యపేట, రాజాం గ్రామాల్లో అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎం.సతీశ్, నరేశ్, ఎండపల్లి సత్యారావు, నాగులపల్లి లెవిల్‌బాబు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

మాడుగుల నియోజకవర్గంలో...



దేవరాపల్లిలోని అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి బేతపూడి వాసులు

మాడుగుల/దేవరాపల్లి/చీడికాడ/కె.కోటపాడు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మాడుగుల మండల కేంద్రంలో మన్య వీరుడు అల్లూరి సీతారామరాజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రావిచెట్టు జంక్షన్‌లోని పాఠశాలలో హెచ్ఎం కొప్పోజి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరుడు పోరాట పటిమను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యానారాయణ, ప్రభాకర్ పాల్గొన్నారు. దేవరాపల్లి మండలంలోని రైవాడ శివారు బేతపూడిలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీతారామరాజు చేసిన సేవలను కొనియాడారు. మాజీ సర్పంచ్ ఎం.ఈశ్వరమ్మ, విగ్రహ దాత సిహెచ్.కృష్ణ, నాయకులు ఈశ్వరమ్మ, పైడిరాజు పాల్గొన్నారు. అలాగే చీడికాడ, కె.కోటపాడు మండలాల్లోని వాడవాడలా అల్లూరి జయంతి వేడుకలను నిర్వహించారు.

పెదబొడ్డేపల్లి మదుం ప్రాంతానికి అల్లూరి నామకరణం

- శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు
- నర్సీపట్నంలో అల్లూరి కాంస్య విగ్రహం ఆవిష్కరణ
- మంత్రులు కందుల దుర్గేశ్, కొల్లు రవీంద్ర నివాళులు



అల్లూరి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు

నర్సీపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పెదబొడ్డేపల్లి మదుం ప్రాంతానికి అల్లూరి సీతారామరాజు కూడలిగా పేరు పెడుతున్నట్టు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంత్రి సందర్భంగా క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన తొమ్మిది అడుగుల అల్లూరి కాంస్య విగ్రహం ఆవిష్కరణ ఘనంగా జరిగింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, అనకాపల్లి, విజయనగరం ఎంపీలు సీఎం రమేశ్, కలిశెట్టి అప్పలనాయుడు చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ పెదబొడ్డేపల్లి మదుం ఉన్న ప్రాంతానికి అల్లూరి సీతారామరాజు సెంటర్‌గా పిలవాలని, ఈ ప్రాంతంలో నివసిస్తున్నవారు చిరునామాను కూడా అదే పేరుతో రాయాలని సూచించారు. కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడానికి క్షత్రియ పరిషత్ ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. త్వరలో ఇక్కడ 50 అడుగులు జాతీయ జెండా, ఫౌంటెన్ ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. కళాశాల విద్యార్థులు జాతీయ జెండాలతో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహీన్‌సిన్హా, ఆర్డీవో వీవీ రమణ, కమిషనర్ సురేంద్ర, జడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ, కౌన్సిలర్ చింతకాయల రాజేశ్, క్షత్రియ పరిషత్ అధ్యక్షులు గణపతిరాజు సూర్య బంగార్రాజు, కార్యదర్శి బుద్దరాజు చక్రపాణిరాజు, కోశాధికారి జంపన నాగేంద్రరాజు, ఉపాధ్యక్షులు రాజసాగి సత్యనారాయణరాజు, సంయుక్త కార్యదర్శి దాట్ల రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించి రైతులకు న్యాయం చేయండి

- మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధుల విన్నపం



మండల సమావేశంలో అధికారులను నిలదీస్తున్న ప్రజా ప్రతినిధులు

రోలుగుంట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): జిరాయితీ భూములైనా వెబ్‌ల్యాండ్‌లో ఇనాం భూములుగా నమోదై ఉండడంతో పదేళ్లగా క్రయవిక్రయాలు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని, అనేక మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదని, ఈ సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని ప్రజా ప్రతినిధులు విన్నవించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. దాదాపు 20 ఎకరాలకు పైగా జిరాయితీ భూములు ఇనాంగా నమోదయ్యాయని తెలపగా, దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ నాగమ్మ తెలిపారు. అలాగే రీసర్వేలో జిరాయితీ భూమిలో రోడ్డు ఉందని చూపించి, తప్పుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి రైతులను ఇబ్బందుల పాలు చేశారని, జలజీవన్ మిషన్ కింద ఏర్పాటు చేసిన పైపులైన్లు తరచూ మరమ్మతులకు గురై తాగునీరు వృథాగా పోతున్నదని రోలుగుంట ఎంపీటీసీ సభ్యుడు సుర్ల రామకృష్ణ సభ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఉపాధి పథకం కింద ఏటా చేసిన చెరువుల్లోనే పనులు చేస్తున్నారు తప్ప మరేతర పనులు చేయడం లేదని, ఉపాధి పనుల నిర్వహణ సక్రమంగా జరగడం లేదని, పనులకు వెళ్లకుండా మస్టర్లు వేసుకుంటున్నారని నిండుగొండ సర్పంచ్ శెట్టి సంధ్య, కుసర్లపూడి సర్పంచ్ మద్దు అప్పలనాయుడు తెలిపారు. దీనిపై ఏపీవో ఈశ్వరరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. జగనన్న కాలనీలో విద్యుత్ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కుసర్లపూడి సర్పంచ్ అప్పలనాయుడు సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఏవో చిరంజీవి, ఐకేపీ ఏపీఎం ఉష, ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి శ్రావణి తమ శాఖలకు చెందిన ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో నాగేశ్వరరావు, తహసీల్దార్ నాగమ్మ, అధికారులు పాల్గొన్నారు.

హమ్మయ్య.. ఎండ కాసింది!

- వర్షాలకు విరామంతో తెరిపిచ్చిన ఆకాశం
- ఐదు రోజుల తర్వాత కళకళలాడిన రోడ్లు



వర్షం తగ్గి ఎండ కాస్తుండడంతో ప్రధాన రహదారిపై పెరిగిన రాకపోకలు

చోడవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): అల్పపీడన ప్రభావంతో ఐదు రోజులుగా ముసురు పట్టిన వాతావరణం శుక్రవారం కాస్త తెరిపిచ్చింది. గురువారం రాత్రి వరకూ మోస్తరు వర్షాలతో పాటు రోజంతా చిరు జల్లులతో పడ్డాయి. శుక్రవారం ఉదయం నుంచి ఎండ కాసి సాధారణ వాతావరణం నెలకొనడంతో స్థానిక ప్రజలు ఊరట చెందారు. రోజంతా చిరుజలులతో ఐదు రోజులుగా ఉన్న చిత్తడి వాతావరణానికి ఎట్టకేలకు విరామం రావడంతో వారంతా రోడ్లపైకి రావడం ప్రారంభించారు. ముసురు వాతావరణంలో జన సంచారం తగ్గిన శుక్రవారం ఉదయం రహదారులు జనంతో కళకళలాడాయి.

మాడుగులలో...

అలాగే మాడుగుల మండలంలోవారం రోజులుగా వర్షాలు ఎడతెరిపి లేకుండా కురిశాయి. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు తెరిపినిచ్చిన వాన, సాయంత్రం కొద్దిసేపు జల్లులు పడ్డాయి. అదే విధంగా శుక్రవారం తెల్లవారు 2 గంటల నుంచి ఓ మోస్తరు జల్లులు పడ్డాయి. ఆరుగంటల వరకు పడిన అనంతరం తెరిపినిచ్చింది. దీంతో వివిధ పనులకు వెళ్లేవారంతా బయటకు వచ్చారు. వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు.

జన్నవరంలో విద్యుత్ అంతరాయాలపై నిరసన



జన్నవరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న మహిళలు

చోడవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్నవరంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం మహిళలు ఆందోళనకు దిగారు. గ్రామం చెంతనే సబ్ స్టేషన్ ఉన్నప్పటికీ పది రోజులుగా తరచూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న వైనంపై మహిళలు నిరసన తెలిపారు. జన్నవరం విద్యుత్ సబ్ స్టేషన్‌లో సిబ్బంది అందుబాటులో లేకపోవడం, విద్యుత్ సరఫరా ఆగినప్పటికీ పట్టించుకోకపోవడంతో తామంతా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేరుకు తమ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఉందన్న మాట తప్పితే, తమ గ్రామంలో కరెంటు ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి నెలకొందని మహిళలు వాపోయారు. గత పది రోజులుగా విద్యుత్ అవాంతరాలు మరింత ఎక్కువయ్యాయని, సిబ్బందిని అడుగుదామంటే సరైన స్పందన లేకపోతున్నదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళనకు దిగిన స్థానికులతో ఈపీడీసీఎల్ ఏఈ, డీఈలు మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపండి

- జిల్లా పంచాయతీ అధికారి సందీప్



గిడుతూరులో ప్రజలు, ఉద్యోగులతో మాట్లాడుతున్న డీపీవో

మాకవరపాలెం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): వర్షాలు పడుతున్న కారణంగా పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా పంచాయతీ అధికారి సందీప్ ఆదేశించారు. మండలంలోని గిడుతూరు, బయ్యవరం గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరాపై ఆరా తీశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో ప్రతీ గ్రామంలో పారిశుధ్య సమస్య లేకుండా పంచాయతీ కార్యదర్శులకు ఆయన ఆదేశించారు. అలాగే మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాల్లో చెత్త నుంచి సంపద కేంద్రాలను ఆచరణలోకి తీసుకు రావాలని సూచించారు. సంపద కేంద్రంలో తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువును తయారు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ బాలదొర పాల్గొన్నారు.

కృష్ణావతారంలో జగన్నాథుడు

మాడుగుల, జూలై 4 (ఆంధ్రజ్యోతి): జగన్నాథస్వామి రథోత్సవాల్లో భాగంగా నూకాలమ్మ కాలనీలో గల స్వామివారు ఎనిమిదో రోజు శుక్రవారం భక్తులకు కృష్ణావతారంలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు పండా నూకరాజు జగన్నాథస్వామిని కృష్ణావతారంలో అలంకరించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



హామీలన్నీ అమలు చేస్తున్నాం..: ఎమ్మెల్యే రాజు



మర్రివలసలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాజు

రావికమతం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): తమ పరిపాలన ఏడాది కాలంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని మర్రివలస, వమ్మవరం, కన్నంపేట గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అన్నదాత సుఖీభవలో భాగంగా రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ఉచిత బస్సు, ఆడబిడ్డ పథకం, నిరుద్యోగ భృతి త్వరలో అమలుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ కుళాయిలు పనిచేయలేదని, కొత్తకోట నుంచి చోడవరం రోడ్డు అధ్వానంగా ఉందని పలువురు ప్రజలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్నబాబు, తహసీల్దార్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు: ఎమ్మెల్యే బండారు



చుక్కపల్లిలో మహిళలతో మాట్లాడుతున్న బండారు

చీడికాడ/దేవరాపల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చీడికాడ, దేవరాపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు పలువురు టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. గ్రామాల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించారు. సమస్యలు ఉంటే నేరుగా టీడీపీ నాయకులు లేదా అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని టీడీపీ కార్యకర్తలకు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ ఐకమత్యంగా పనిచేసి నూటికి 90శాతంపైగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పేరపు అప్పారావు, మజ్జి నానాజీ, సుంకరి తిరుమలనాయుడు, గొర్లి గణేశ్, పాతాళం ఎర్రునాయుడు, రెడ్డి రాము, కోటేశ్వరరావు, శెట్టి యమంగరాజు, కోసూరు ఈశ్వరరావు, రాజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

గరిష్ఠ స్థాయికి పెద్దేరు జలాయశం

మాడుగుల రూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రావిపాలెం పెద్దేరు జలాశయం నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరింది. ఇటీవల కురిసిన వర్షాలకు జలాశయంలో నీటి నిల్వలు సమృద్ధిగా పెరిగాయి. గరిష్ఠ నీటిమట్టం 137 మీటర్లు కాగా, శుక్రవారం సాయంత్రానికి 300 క్యూసెక్కుల ఇన్‌ఫ్లోతో 136.20 మీటర్లకి చేరింది. దీంతో రాత్రి ఎనిమిది గంటలు దాటిన తర్వాత మూడో నంబరు గేటు తెరిచి 200 క్యూసెక్కుల నీటిని విడిచి పెడతామని జేఈ సుధాకర్ రెడ్డి తెలిపారు.

'ప్రజా సంక్షేమమే ప్రభుత్వ అజెండా'

మాడుగుల రూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం అజెండా అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు అన్నారు. సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ఎం.కోడూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. ఆర్థిక సంక్షోభంలోనైనా అభివృద్ధి పనులకు వెనుకడుగు వేయడం లేదని చెప్పారు. అలాగే కింతలి, కింతలి వల్లాపురం, జేడీపేట, అవురువాడ, సత్యవరం గ్రామాల్లో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఉండూరు దేముడు, క్లస్టర్ ఇన్‌చార్జి రమేశ్, వడ్డి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సన్యాసిరావు, బాబ్జి, రమణ, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

వడ్డాది కళాశాలలో ఒకేషనల్ గ్రూపులకు చర్యలు

బుచ్చెయ్యపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): వడ్డాది జూనియర్ కళాశాలలో త్వరలో ఒకేషనల్ గ్రూపులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు తెలిపారు. శుక్రవారం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది కలిశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న సమస్యలను ఆయన దృష్టిలో పెట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాశాలలో చేరిన విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యను అందించి, కళాశాలకు పూర్వ వైభవం తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నరసింహమూర్తి, రామకృష్ణ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

నర్సీపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతులను తక్షణమే కల్పించాలని ఎంప్లాయీస్ యూనియన్ జోనల్ జాయింట్ కార్యదర్శి వై.రామం డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్టీసీ డిపో గ్యారేజ్ గేట్ వద్ద ఎంప్లాయీస్ యూనియన్ కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్ర, శనివారాలలో గ్యారేజ్ గేట్ వద్ద ధర్నా చేపడుతున్నామని తెలిపారు. ఈ-బస్సులు ఆర్టీసీ కొనుగోలు చేయాలని, డీఏ బకాయిలు తక్షణమే చెల్లించాలని, డబుల్ డ్యూటీ చేసే సిబ్బందికి ఇచ్చే డీడీ డబ్బులు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎస్ఆర్ఎస్, ఎస్‌బీటీ బకాయిలు చెల్లించాలని, సీసీఎస్ ఆఫీసుని తరలించాలన్న ఆలోచన విరమించాలని కోరారు. కార్యక్రమంలో డిపో ప్రతినిధులు బల్లా శ్రీనివాస్, ఎంఆర్‌బాబు పాల్గొన్నారు.

బీఎన్ రోడ్డు మరమ్మతుల కోసం పోరాడతాం: సీపీఎం నేత వెంకన్న

చోడవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): బీఎన్ రోడ్డు మరమ్మతులతో పాటు అభివృద్ధి కోసం పోరాటం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి డి. వెంకన్న ప్రకటించారు. శుక్రవారం కొత్తూరు జంక్షన్ వద్ద అల్లూరి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకన్నఅల్లూరి పోరాట స్ఫూర్తిగా బీఎన్ రోడ్డు పనులు ప్రారంభించే వరకూ ఉద్యమం కొనసాగిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఈర్లె నాయుడుబాబు, గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎర్రా దేముడు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు జి.ప్రసాద్, బి.అప్పారావు, రాజు పాల్గొన్నారు.

దేశవ్యాప్త ఆందోళనకు మద్దతు

చోడవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కులకు భంగం వాటిల్లేలా రూపొందించిన చట్టాలు వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా తలపెట్టిన ఆందోళనకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాయకులు బుచ్చిరాజమ్మ, చిన్నతల్లి, అప్పియ్యమ్మ, సుబద్రలతో పాటు అధిక సంఖ్యలో భోజన పథకం కార్మికులు పాల్గొన్నారు.

పింగలి వెంకయ్యకు నివాళులు

నర్సీపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీలో పింగలి వెంకటయ్య వర్ధంతి కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు నిర్వహించారు. శుక్రవారం కొత్తవీధి మీదుగా పెదబొడ్డేపల్లి రోడ్డులోని పింగలి విగ్రహానికి పూల వేసి నివాళులర్పించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏకా శివప్రసాద్, కో-ఆప్షన్ సభ్యురాలు రోజా, నాయకులు బేతిరెడ్డి విజయ్, తమరాన శ్రీను, పెట్ల అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యా శాఖలో విప్లవాత్మక మార్పులు

చీడికాడ, జూలై 4 (ఆంధ్రజ్యోతి): విద్యా శాఖలో ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చిందని, ఇందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు పనిచేయాలని ఎంఈవోలు కె.బొంజుబాబు, బివి.రమణ సూచించారు. చీడికాడ హైస్కూల్‌లో శుక్రవారం అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 10న జరిగే మెగా పేరెంట్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో హైస్కూల్ హెచ్ఎంలు కె.రామకృష్ణ, చిరంజీవి ఆచారి, వరహామూర్తి, ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు జీపీఏ.నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుక్కల స్వైర విహారం

దేవరాపల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నాగయ్యపేట శివారు సీతంపేటలో కుక్కలు స్వైర విహారం చేసి పలువురిని గాయపర్చాయి. అలాగే కోళ్లను ఎత్తుకుపోయాయి. సీతంపేటకు చెందిన ఎలుసూరి బుజ్జి, చంటి తదితరులు కుక్కల దాడిలో గాయపడ్డారు. అలాగే గ్రామంలోని కోళ్ల పారాల్లో కోళ్ల చంపేసి ఎత్తుకుపోయాయి.

గోదాములో అగ్ని కీలలు

... 5వ పేజీ తరువాయి



మంటలను అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

తెల్లవారుజామున ఐదు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

గోదాములో రూ.60 లక్షల విలువ చేసే సుమారు 50 మెట్రిక్ టన్నుల పసుపు దుంపలు నిల్వ ఉన్నాయి. అవన్నీ మంటల్లో కాలిపోయాయని వ్యాపారి వాపోయారు. కాగా మరో రూ.10 లక్షలు విలువ చేసే పాలిషింగ్ యంత్రాలు, డ్రమ్ములు కూడా దగ్ధమయ్యాయన్నారు. మంటలు కారణంగా గోదాము గోడలకు పగుళ్లు ఏర్పడ్డాయి. ఏఎంసీ చైర్మన్ గవిరెడ్డి రమణ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. జిల్లా అగ్నిమాపక అధికారి ఆర్వీ రమణ, మార్కెటింగ్‌శాఖ ఏడీ ఎల్.అశోక్‌కుమార్, ఆర్డీవో వీవీ రమణ, మునిసిపల్ కమిషనర్ సురేంద్ర గోదామును పరిశీలించి, వివరాలు సేకరించారు. మార్కెటింగ్ శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారుల బృందం శనివారం గోదామును పరిశీలిస్తుందని ఏఎంసీ సెక్రటరీ ఎస్.భువనేశ్వరి తెలిపారు. సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

మధ్య తరగతికి ఫ్లాట్లు

▸▸ మధురవాడలో 50 అంతస్థుల ఐకానిక్ టవర్

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మధ్యతరగతి ప్రజలు భరించగల ధరలతో గృహాలు నిర్మించి ఇవ్వడానికి విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ కొత్త ప్రణాళికతో ముందుకువచ్చింది. మధురవాడలో పెబ్బల్ టవర్స్ పక్కనే సంస్థకు ఉన్న 4.07 ఎకరాల విస్తీర్ణంలో 50 అంతస్థులతో ఐకానిక్ టవర్ నిర్మించాలని నిర్ణయించింది. ఇందుకు రాష్ట్రప్రభుత్వం అనుమతి కూడా తీసుకుంది. కేవలం భూమిని మాత్రమే పెట్టుబడిగా పెట్టి జాయింట్ వెంచర్/పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ నిర్మాణం చేపడుతుంది. ఇందులో 3 బీహెచ్‌కే, 4 బీహెచ్‌కే, 4 బీహెచ్‌కే డ్యూప్లెక్స్ ఫ్లాట్లు ఉంటాయి. ఆరు టవర్లలో నిర్మాణం వస్తుంది. క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పూల్ డెక్, సైక్లింగ్ ట్రాక్, జాగింగ్ ట్రాక్ తదితర అత్యాధునిక వసతులతో వీటిని నిర్మిస్తామని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ కె.విశ్వనాథన్ తెలిపారు. ఇది కాకుండా మిథిలాపురి, మధురవాడ, మారికవలస, వేపగుంట తదితర ప్రాంతాల్లో సంస్థకు ఉన్న స్థలాల్లో మధ్య తరగతి కుటుంబాలకు 2 బీహెచ్‌కే, 2.5 బీహెచ్‌కే, 3 బీహెచ్‌కే బహుళ అంతస్థుల అపార్ట్‌మెంట్లు పీపీపీ విధానంలో నిర్మించనున్నామని వెల్లడించారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	75.00
లైవ్ ధర	95.00
విత్ స్కిన్	160.00
స్కిన్ లెస్	170.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	560
విజయనగరం	564
శ్రీకాకుళం	564

అచ్యుతాపురంలో భారీగా ట్రాఫిక్ జామ్

▸▸ నాలుగు గంటల పాటు ఇక్కట్లు



అచ్యుతాపురంలో ట్రాఫిక్ జామ్‌లో నిలిచిన వాహనాలు

అచ్యుతాపురం, జూలై 4 (ఆంధ్రజ్యోతి):

అచ్యుతాపురం ట్రాఫిక్ దిగ్బంధనంలో చిక్కుకుంది. శుక్రవారం ఉదయం నాలుగు గంటల పాటు వాహనాలు ఎటూ కదలక ప్రయాణికులు, ఉద్యోగులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పోలీస్ సిబ్బంది ట్రాఫిక్‌ని క్రమబద్ధీకరణకు నానా తంటాలు పడ్డారు.

అచ్యుతాపురం జంక్షన్‌లో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. గురువారం రాత్రి నుంచి అచ్యుతాపురం-పూడిమడక రోడ్డులో ట్రాఫిక్‌ని నిలిపేశారు. సెజ్‌లో కర్మాగారాలకు ఉద్యోగులు, యంత్రాలు తీసుకువెళ్లే వాహనాలు ఈరోడ్డు గుండానే వెళ్లాలి. కాని ఎలమంచిలి రోడ్డులో గల వెదురువాడ, వెంకటాపురం జంక్షన్, సెజ్ పునరావాస కాలనీ మీదుగా సెజ్‌లో కర్మాగారాలకు ట్రాఫిక్‌ను మళ్లించారు. శుక్రవారం ఉదయం ఆరు గంట నుంచి గాజువాక-అచ్యుతాపురం, అనకాపల్లి-అచ్యుతాపురం, ఎలమంచిలి-అచ్యుతాపురం రోడ్ల నుంచి వచ్చిన వాహనాలు అచ్యుతాపురం జంక్షన్‌లో ఎటూ వెళ్లలేక చిక్కుకుపోయాయి. అన్ని మార్గాల నుంచి వాహనాలు రావడంతో ఏ వాహనం కూడా కదలలేని పరిస్థితి ఏర్పడింది. కొంతమంది రాంగ్ రూట్లలో దూరిపోవడంతో వాహనాలు కదలలేని పరిస్థితి నెలకొంది. దీంతో అచ్యుతాపురం జంక్షన్ నుంచి గాజువాక, అనకాపల్లి, ఎలమంచిలి రోడ్లలో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయిపోయింది. పోలీస్ సిబ్బంది అతి కష్టంగా ఉదయం 11 గంటలకు ట్రాఫిక్‌ని క్రమబద్ధీకరించారు.

జీఎస్టీ అక్రమాలకు కళ్లెం!

... 5వ పేజీ తరువాయి

జరగాలన్నా గ్రావెల్, భారీ భవన నిర్మాణాలకు అవసరమైన బేబీ చిప్స్ అనకాపల్లి జిల్లా నుంచే రవాణా అవుతోంది. ప్రతి మండలంలో పదులసంఖ్యలో రాతి క్వారీలకు అనుబంధంగా స్టోన్‌క్రషర్లు నిర్వహిస్తున్నారు. దాదాపు అన్ని మండలాల్లో ఏర్పాటైన ఇటుకల తయారీ పరిశ్రమలు రూ.కోట్లలో లావాదేవీలు నిర్వహిస్తున్నాయి. జీఎస్టీ పరిధిలోకి వచ్చే పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, ట్రేడింగ్ కంపెనీలు వేల సంఖ్యలోనే ఉన్నప్పటికీ ప్రభుత్వానికి అరకొర చెల్లింపులు జరుగుతున్నాయి. చట్టంలోని లొసుగులను అనుకూలంగా మార్చుకుని రికార్డుల్లో వార్షిక వ్యాపార లావాదేవీలు రూ.40 లక్షల లోపు చూపుతూ జీఎస్టీ ఎగ్గొడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనల మేరకు జీఎస్టీ పరిధిలోకి వచ్చే వ్యాపార సంస్థలు విధిగా లావాదేవీలు సాగించే ప్రదేశంలో సంస్థ పేరు, జీఎస్టీ నంబరుతో బోర్డులు ఏర్పాటుచేయాలి, ప్రతి లావాదేవీకి జీఎస్టీ బిల్లు ఇవ్వాలి. కానీ అనేకమంది బోర్డులు పెట్టడం లేదు.

ఫేక్ సంస్థలను సృష్టించి..

జిల్లాలో రాతి క్వారీలు, టింబర్ డిపోలు,ఇటుకల తయారీ సంస్థలు, చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థల నిర్వాహకులు ఏటా రూ.కోట్లలో వ్యాపార లావాదేవీలను జరుపుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి కూలి పనులకు వచ్చే వారి ఆధార్ కార్డుల ఆధారంగా ఫేక్ సంస్థలను సృష్టించి రికార్డుల్లో రూ.40 లక్షల కంటే తక్కువ వ్యాపార లావాదేవీలు చూపిస్తున్నారని వాణిజ్య పన్నుల శాఖ అధికారులు గుర్తించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రతి నెలా జరిగే సమన్వయ కమిటీ సమావేశాల్లో జీఎస్టీ ఎగవేత సంస్థలపై చర్చించి శాఖాపరమైన చర్యలు చేపట్టనున్నారు. కమిటీ సూచనల మేరకు ఆకస్మిక తనిఖీలు చేపడతారు. గతంలో జీఎస్టీ ఎగవేతకు పాల్పడిన సంస్థలను గుర్తించి బకాయిలు వసూలు చేయనున్నారు. ఇందులో భాగంగా జీఎస్టీ సమన్వయ కమిటీ ఇప్పటికే పన్ను చెల్లించని సంస్థల వివరాలను సేకరిస్తుండడంతో వ్యాపార సంస్థల యాజమాన్యాల్లో వణుకు మొదలైంది.

పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దుతా

... 5వ పేజీ తరువాయి

దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం మార్గదర్శి కార్యక్రమం ద్వారా పిల్లలను దత్తత తీసుకునే కార్యక్రమం చేపట్టిందని, దానిని విజయవంతం చేయాలన్నారు. పార్కు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావడం అభినందనీయమని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు.

అల్లూరి జయంతి సందర్భంగా కొయ్యూరులో నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన కశింకోట జట్టుకు రూ.50వేలు, ద్వితీయస్థానంలో నిలిచిన కొయ్యూరు జట్టుకు రూ.30 వేలు మంత్రులు, ఎంపీలు, స్పీకర్ చేతుల మీదుగా బహూకరించారు. అల్లూరి వ్యాసరచనన విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో తుని మాజీ ఎమ్మెల్యే అశోక్‌బాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతబ్బాయి, జనసేన నేత రాజాన సూర్యచంద్ర, ఎస్పీ తుహిన్‌సిన్హా, టీడీపీ నేతలు అడిగర్ల అప్పలనాయుడు, చిటికెల తారకవేణుగోపాల్, పర్యాటక శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వేపగుంట-పినగాడి రహదారికి మోక్షం

▸▸ తొలి విడత 60 అడుగుల మేర విస్తరణ

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

వేపగుంట-పినగాడి మార్గానికి ఎట్టకేలకు మోక్షం లభించనున్నది. ఈ రోడ్డు పనులు చేపట్టడానికి వీఎంఆర్‌డీఏ ముందుకువచ్చింది. సుమారుగా రూ.14.8 కోట్ల వ్యయంతో 4 కి.మీ. రహదారి నిర్మించాలని శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో తీర్మానం చేసింది. దీంతో ఏళ్ల తరబడి ప్రయాణికులు ఎదుర్కొంటున్న కష్టాలకు మోక్షం లభించనుంది.

విశాఖపట్నం నుంచి అనకాపల్లి మీదుగా తుని, అన్నవరం, కాకినాడ, రాజమహేంద్రవరం రోడ్డు మార్గాన వెళ్లే వారిలో 90 శాతం మంది వేపగుంట నుంచి పినగాడి మీదుగా కొత్తగా నిర్మించిన జాతీయ రహదారిపైకి వెళతారు. అయితే ఈ మార్గం మొత్తం పాడైపోయింది. గోతులు పడి ప్రయాణానికి అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. ఈ రూటులో రెండు నెలలు తిరిగితే ఏ కారు అయినా, ద్విచక్ర వాహనమైనా కచ్చితంగా మరమ్మతుల కోసం షెడ్‌కు వెళ్లాల్సిందే. అంత దారుణంగా ఉంటుంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ కష్టాలు తీరిపోతాయని భావించారు. అన్ని రహదారులు బాగు చేసినా, దీనిని మాత్రం ముట్టుకోలేదు. ఆ మధ్య వీఎంఆర్‌డీఏ దానిని మాస్టర్ ప్లాన్‌లో భాగంగా అభివృద్ధి చేస్తామని ముందుకువచ్చింది. 150 అడుగుల వెడల్పుతో పనులు చేపట్టాలని ప్రతిపాదించింది. అయితే ఇది రోడ్లు భవనాల శాఖకు చెందిన మార్గం కావడంతో వారికే విడిచిపెట్టింది. ఆ శాఖలో నిధులు లేనందున పనులు ప్రారంభం కాలేదు. ఆ ప్రాంతానికి చెందిన రైతులు కూడా 150 అడుగులు విస్తరిస్తే తమ భూములు పోతాయని, విస్తరణ వద్దని అభ్యంతరం తెలిపారు. అయితే ప్రయాణికులకు కష్టాలు, ప్రమాదాల సంఖ్య రోజురోజుకూ పెరగడంతో ఈ రోడ్డు పనులు చేపట్టాలని ప్రజాప్రతినిధులు కోరడంతో వీఎంఆర్‌డీఏ బోర్డు సమావేశంలో శుక్రవారం చర్చించారు. ఈ మార్గంలో 4 కి.మీ. మార్గం తొలి దశలో 60 అడుగుల వెడల్పున అభివృద్ధి చేయాలని తీర్మానించారు. దీనికి అయ్యే మొత్తం రూ.14.8 కోట్లు ఇవ్వడానికి అంగీకరించారు. మిగిలిన మూడు కి.మీ. మార్గాన్ని జీవీఎంసీ నిధులతో పూర్తిచేయనున్నారు. వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు.

యూట్యూబ్ నిర్వాహకుడిపై కేసు నమోదు

కె.కోటపాడు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ ప్రధాన నాయకులను లక్ష్యంగా చేసుకుని వారి వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ రకరకాల పోస్టులు పెడుతున్న యూట్యూబర్‌పై స్థానిక పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. కె.కోటపాడు సీఐ పైడపునాయుడు అందించిన వివరాలిలా ఉన్నాయి.

దేవరాపల్లి మండలం వెంకటరాజుపురం గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఆర్ఎంపీ వైద్యుడిగా పనిచేస్తూ విశ్వాస్ టీవీ పేరుతో యూట్యూబ్ నిర్వహిస్తున్నాడు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, దేవరాపల్లి మాజీ ఎంపీపీలు కిలపర్తి భాస్కరరావు, పాత్రునాయుడు, కింతాడ మాజీసర్పంచ్ బండారు నరసింహనాయుడు తదితర ముఖ్యమైన నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ రకరకాల కథనాలు సృష్టించి, పోస్టులు పెడుతున్నాడు. వాటిని తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులతో వైరల్ చేయించి ప్రజల్లో వారిపై ఉన్న గౌరవానికి భంగం కలిగిస్తున్నాడు. ఆధారాలు లేకుండా అవినీతిపరులు, ప్రజలను పీడించుకు తినే రాబందులు అంటూ వారిని నడిరోడ్డుపై కాల్చి పారేయాలంటూ రెట్టగొట్టే కథనాలు తరచూ ప్రచారం చేస్తున్నాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవరాపల్లి ఎస్ఐ మల్లేశ్వరరావు విచారణ చేసి కేసు నమోదు చేసినట్టు సీఐ పైడపునాయుడు తెలిపారు. యూట్యూబ్‌కు చెందిన పరికరాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఇక 'స్మార్ట్' రేషన్ కార్డులు

▸▸ ఏటీఎం కార్డుల్లా రూపకల్పన
▸▸ క్యూఆర్ కోడ్‌తో వివరాలు ప్రత్యక్షం
▸▸ పాత కార్డుల స్థానంలో కొత్త కార్డులు
▸▸ నేతల ఫొటోలు లేకుండా ముద్రణ
▸▸ ప్రభుత్వ అధికారిక చిహ్నం, లబ్ధిదారు ఫొటో ఉండేలా చర్యలు
▸▸ సిద్ధమవుతున్న కొత్త స్మార్ట్ కార్డులు
▸▸ వచ్చే నెలలో పంపిణీకి ఏర్పాట్లు



అమరావతి, జూలై 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రేషన్ కార్డుల రూపుమారుతోంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం కార్డులకు పార్టీ రంగులు పులిమేసి.. వాటిపై ఒకవైపు జగన్ బొమ్మ, మరోవైపు వైఎస్ రాజశేఖరరెడ్డి బొమ్మను ముద్రించి పంపిణీ చేసింది. ఇప్పుడు వాటికి స్వస్తి చెప్పి.. రాజకీయ పార్టీల రంగులు లేకుండా, నేతల బొమ్మలు ముద్రించకుండా కొత్త కార్డులను రూపొందిస్తున్నారు. పాత వాటి స్థానంలో ఈ కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు ఇకపై కొత్తగా మంజూరు చేసే కార్డులన్నీ కూడా స్మార్ట్ కార్డులుగానే ఉండనున్నాయి. బ్యాంకు ఏటీఎం కార్డు తరహాలో క్యూఆర్ కోడ్‌తో ఈ స్మార్ట్ రేషన్ కార్డును రూపొందిస్తున్నారు. ఈ కార్డుల జారీకి పౌరసరఫరాల శాఖ ఇప్పటికే కసరత్తును పూర్తి చేసింది. స్మార్ట్ రేషన్ కార్డుపై ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, మరోవైపు కార్డుదారు (కుటుంబ పెద్ద) ఫోటో ఉంటాయి. ఆ రేషన్ కార్డు నంబరు, రేషన్‌షాపు నంబరు తదితర వివరాలుంటాయి. కార్డు వెనుకవైపు లబ్ధిదారు కుటుంబ సభ్యుల వివరాలుంటాయి. ఈ స్మార్ట్ రేషన్ కార్డును రేషన్ డీలర్ల వద్ద ఉండే ఈ-పోస్ యంత్రాల సహాయంతో స్కాన్ చేస్తే ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలతోపాటు రేషన్ సరుకుల వినియోగానికి సంబంధించిన పూర్తి సమాచారం ప్రత్యక్షమవుతుంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించే ఈ కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ముద్రణ కోసం ఏపీటీఎస్ ద్వారా టెండరు ప్రక్రియ పూర్తి చేశారు. ప్రస్తుతం ముద్రణ దశలో ఉన్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను వచ్చే నెలలో పంపిణీ చేసేందుకు పౌరసరఫరాలశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

2 లక్షల కుటుంబాలకు కొత్తగా లబ్ధి

రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1.46 కోట్లకు పైగా కుటుంబాలకు రేషన్ కార్డులు ఉన్నాయి. వైసీపీ హయాంలో అర్హత లున్న నవదంపతులు, పేదలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నా అప్పటి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో లక్షల సంఖ్యలో దరఖాస్తులు మూలనపడి ఉన్నాయి. అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో అర్హులైనవారందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. దీంతోపాటు తల్లిదండ్రుల నుంచి వేరుపడిన వారికి స్ప్లిట్ కార్డులు, ఉన్న రేషన్ కార్డులలో సభ్యుల చేర్పులు, తొలగింపులు, చిరునామాల మార్పులకు అవకాశం కల్పిస్తూ గత మే నెలలో దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. దీంతో ప్రతి జిల్లా నుంచి లక్షలాదిగా వచ్చిపడిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం 1,47,187 మంది దరఖాస్తులు చేసుకోగా.. వారిలో 89,864 మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 38,046 మంది దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించారు. కుటుంబ విభజన (స్ప్లిట్) కార్డుల కోసం 1,43,745 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,09,787 మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 20,403 దరఖాస్తులను తిరస్కరించారు. ఇలా కొత్తగా మంజూరు చేసిన దాదాపు 2 లక్షల కొత్త రేషన్ కార్డులలోని లబ్ధిదారులకు సెప్టెంబరు నెల నుంచి రేషన్ సరుకులు పంపిణీ చేసే అవకాశం ఉంది. కొత్తగా వచ్చిన కార్డులతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.48 కోట్లకు చేరింది.

జెన్కో జోరు.. రికార్డు స్థాయిలో విద్యుదుత్పత్తి

▸▸ మార్కెట్లో కొనకుండానే కరెంటు సరఫరా
▸▸ అందుబాటులోకి శ్రీశైలం జలవిద్యుత్
▸▸ మొత్తం 199.498 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి
▸▸ డిమాండ్‌కు సరిపడా అందడంతో.. బయట కొనుగోలు చేయని డిస్కంలు

అమరావతి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): బహిరంగ మార్కెట్లో విద్యుత్ కొనుగోళ్లకు వెళ్లకుండానే.. డిమాండ్‌కు సరిపడా కరెంటును ఏపీ జెన్కో ఉత్పత్తి చేస్తోంది. శుక్రవారం రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసింది. రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థలు అందించిన సమాచారం మేరకు.. శుక్రవారం 199.498 మిలియన్ యూనిట్లను అవి ఉత్పత్తి చేశాయి. దీంతో.. మార్కెట్లో ఒక్క యూనిట్‌ను కూడా కొనుగోలు చేయకుండా డిస్కంలు డిమాండ్‌ను తట్టుకున్నాయి. శుక్రవారం ఏపీ జెన్కో ఆధ్వర్యంలోని థర్మల్ విద్యుత్కేంద్రాల్లో 78.015 మిలియన్ యూనిట్లు, జలవిద్యుత్కేంద్రాల్లో 19.869 మిలియన్ యూనిట్లు, జెన్కో సోలార్ కేంద్రాల్లో 1.588 మిలియన్ యూనిట్లు, సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్లు 10.938 మిలియన్ యూనిట్లు, ఐపీపీ (సెయిల్, హెచ్ఎన్‌పీసీఎల్) 37.945 మిలియన్ యూనిట్లు, పవన విద్యుత్ 57.946 మిలియన్ యూనిట్లు, ప్రైవేటు సోలార్ 18.383 మిలియన్ యూనిట్లు, అంతర్రాష్ట్ర ఉత్పత్తి 1.206 మిలియన్ యూనిట్లు.. మొత్తం 199.498 మిలియన్ యూనిట్లను విద్యుత్ సంస్థలు అందించాయి. డిమాండ్ కూడా అంతే ఉండడంతో డిస్కంలు మార్కెట్లో కొనుగోలు చేయలేదు. శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్కేంద్రంలో ఉత్పత్తి కొనసాగుతోంది. 720 మెగావాట్లు అందుబాటులోకి వచ్చింది. కృష్ణపట్నం థర్మల్ మూడో యూనిట్ నుంచి 750 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయింది. వీటితో కలిపే 199.498 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి జరిగింది. ఇంకోవైపు.. థర్మల్ విద్యుదుత్పత్తి బాగానే ఉన్నందున ప్లాంట్లలో బొగ్గు నిల్వలను ఇంకా పెంచాలని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నారు. వీటీపీఎస్‌లో రోజుకు 41,500 మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరం కాగా.. 13 రోజులకు సరిపడా 5,48,586 టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఆర్‌టీపీపీలో రోజుకు 28,500 టన్నులు అవసరం కాగా.. రెండున్నర రోజులకు సరిపడా 74,549 టన్నుల నిల్వలే ఉన్నాయి. కృష్ణపట్నం థర్మల్ ప్లాంట్‌లో రోజుకు 29,000 టన్నుల బొగ్గు అవసరం కాగా.. భారీగా 2,30,020 టన్నుల నిల్వలు ఉన్నాయి. సెయిల్‌లో రోజుకు 20,000 మెట్రిక్ టన్నుల బొగ్గుకు గాను 4,72,705 టన్నుల నిల్వలు ఉన్నాయి.

బకాయిలతో డిస్కంలు విలవిల..

రూ.7,562.48 కోట్ల బకాయిలు రాష్ట్ర డిస్కంలను భయపెడుతున్నాయి. నెల లోపే విద్యుత్ బకాయిలను తీర్చాలన్న నిబంధనలను దాటిన మొత్తాలు రూ.3,513.34 కోట్లు ఉన్నాయి. ఈ నెలలో చెల్లించాల్సిన బకాయిలు రూ.4,049.14 కోట్లు. ఈ మొత్తాలను తీర్చడానికి నిధుల కోసం డిస్కంలు అన్వేషణ ప్రారంభించాయి. అప్పులు తీర్చడానికి కొత్త అప్పులు చేయడానికి సిద్ధమవుతున్నాయి.


చిత్రజ్యోతి ★ SINCE 1965 ★

రెండో షెడ్యూల్‌లో ఎన్సీ 24




నాగచైతన్య కథానాయకుడిగా కార్తీక్ దండు దర్శకత్వంలో ఓ చిత్రం (ఎన్సీ-24-వర్కింగ్ టైటిల్) తెరకెక్కుతోంది. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోంది. శుక్రవారం హైదరాబాద్‌లో రెండో షెడ్యూల్‌ను ప్రారంభించినట్లు యూనిట్ తెలిపింది. నెలరోజుల పాటు సాగే ఈ షెడ్యూల్‌లో నాగచైతన్యతో పాటు ప్రధాన తారాగణం అంతా పాల్గొంటోంది. ఈ సందర్భంగా యూనిట్ నాగచైతన్య పోస్టర్‌ను విడుదల చేసింది. ఒక చేతిలో గొడ్డలి, మరో చేతిలో తాడుతో మాస్ లుక్‌లో నాగచైతన్య ఆకట్టుకున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: రఘుల్ ధరుమాన్

వైరల్ వయ్యారి



గాలి జనార్ధన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి కథానాయకుడిగా పరిచయమవుతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'జూనియర్'. రాధాకృష్ణ దర్శకత్వంలో వారాహి చలనచిత్రం బేనర్‌పై రజనీ కొర్రపాటి నిర్మించారు. శ్రీలీల కథానాయిక. ఈ నెల 18న ఈ చిత్రం విడుదలవుతోంది. చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచింది. 'జూనియర్' నుంచి రెండో పాటను యూనిట్ శుక్రవారం విడుదల చేసింది. 'వైరల్ వయ్యారి' అంటూ సాగే ఈ గీతానికి కల్యాణ్ చక్రవర్తి సాహిత్యం అందించారు. దేవి శ్రీ ప్రసాద్ స్వరాలందించడంతో పాటు హరిప్రియతో కలసి ఆలపించారు. దేవి సంగీతంతో పాటు కిరీటి రెడ్డి, శ్రీలీల స్టెప్పులు ఈ పాటకు ప్రత్యేకాకర్షణగా నిలిచాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: కె. కె. సెంథిల్ కుమార్

పల్లెటూరి సరదాలు



మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోసెల ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న గ్రామీణ నేపథ్య వినోదాత్మక చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. నటి, నిర్మాత ప్రవీణ పరుచూరి ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. రానా దగ్గుబాటి సమర్పణలో గోపాల కృష్ణ పరుచూరి, ప్రవీణ పరుచూరి నిర్మిస్తున్నారు. ఈనెల 18న థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ని విడుదల చేశారు. మనోజ్ చంద్ర రికార్డ్ డ్యాన్స్ స్టూడియోని నడుపుతున్న యువకుడిగా కనిపించాడు. పల్లెటూరి జీవితాన్ని, సరదాలని అద్భుతంగా ఈ చిత్రంలో చూపించబోతున్నామని చిత్రబృందం పేర్కొంది.